నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
గురువారం
2-5-2024
పేజీలు6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



నీ బిడ్డ జగన్ కు ఓటేస్తే
సంక్షేమ పథకాలు కొనసాగుతాయి

చంద్రబాబుకు ఓటేస్తే సంక్షేమ పథకాలకు
ముగింపు పలికినట్లే

2 లో

పెందుర్తి నియోజకవర్గం సమస్యలు తీరుస్తాం
-వారాహి సభలో పవన్ కళ్యాణ్

అనకాపల్లి, మే1, సూర్య ప్రతినిధి

పెందుర్తి నియోజకవర్గం అభివృద్ధి అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థి సీఎం రమేష్ ,ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల తోనే సాధ్యమని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. బుధవారం పెందుర్తి లో కూటమి (జనసేన తెలుగుదేశం బిజెపి) ఆధ్వర్యంలో వారాహి యాత్రలో భాగంగా జరిగిన బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పెందుర్తి నియోజకవర్గంలో ప్రధాన సమస్య అయిన పంచ గ్రామాల సమస్య ,ఫార్మ పరిశ్రమల కాలుష్య సమస్యలను తాము అధికారంలోనికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని సభాముఖంగా ప్రకటిస్తున్నట్లు పవన్ కళ్యాణ్ అన్నారు. పెందుర్తి నియోజకవర్గంలో వైసిపి గుండాలు భూకబ్జాలుగా పాల్పడుతూ ఉంటే ఎమ్మెల్యే చూస్తూ ఉన్నారని ఇలాంటి ఎమ్మెల్యేలను తరిమి తరిమి కొట్టాలని అన్నారు .ప్రజాపాలన అంటే ఏమిటో కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే చూపిస్తామని అన్నారు. ప్రజా సమస్యలు పట్టని, తీర్చలేని నాయకులు మీకు అవసరమా అని అంటూ ప్రజలను ప్రశ్నించారు . పెందుర్తిలో ఎమ్మెల్యే అదీప్ రాజ్ తన ఆస్తులను పెంచుకోవడమే తప్ప నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ఫార్మసిటీకి ఆనుకుని ఉన్న తాడి గ్రామాన్ని తరలిస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించి రోజులు గడుస్తున్న గ్రామం తరలింపు పై కనీస చర్యలు చేపట్ట లేకపోయారు .మరోవైపు ఫార్మా కాలుష్యం కారణంగా మహిళలు తమ గర్భాలను కోల్పోతున్నారని ,పురుషులు క్యాన్సర్ బారిన పడి అనేకమంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధికి పరిశ్రమలు రావాలే కానీ కాలుష్య కారకాలతో ప్రజలను

ఇబ్బంది పెట్టే విధంగా ఉండరాదనే విషయం తమ పార్టీ సిద్ధాంతమని అన్నారు .కాలుష్య నివారణకు తీసుకోవలసిన అన్ని చర్యలను పరిశ్రమ యాజమాన్యాలు తీసుకునే విధంగా తమ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే మొదటిగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలో కులగణన చేశారు గాని యువకులలో విద్యావంతులు ప్రతిభ పై కనీసం సర్వే నిర్వహించకపోవడం యువతను నిరుద్యోగులుగా మార్చిన ఘనత వైయస్ జగన్ కు దక్కుతుందని అన్నారు .రాష్ట్రంలో వేల మందిని గంజాయికి బానిసగా మార్చారని యువత గంజాయి మత్తులో తేలియాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు .రాష్ట్రంలో 30 వేల మహిళల అదృశ్యంపై ఇప్పటికి మిస్టరీగానే మారిందని వీటిపై కనీస విచారణ కూడా వైసిపి ప్రభుత్వం చెయ్యకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత ఎన్నికలలో వైయస్ జగన్ స్థానిక పరిశ్రమలలో 75% ఉద్యోగాలు స్థానికుల తోనే ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి వాటిని ఆటకఎక్కించారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే జీవో నెంబర్ 21 రద్దుచేసి అధిక మిగతా 2లో

నిర్లక్ష్యానికి తప్పదు భారీ మూల్యం!
అతి విశ్వాసంతో విపక్ష అభ్యర్థులు
అధికారం మాదేనన్న ధీమాతో ప్రచారంపై అలసత్వం
కొన్ని నియోజకవర్గాల్లో పరిస్థితి తారుమారు
మేలుకోకుంటే పుట్టిమునగడం ఖాయమంటున్న పరిశీలకులు

మల్లవరపు శ్రీనివాసరావు
'సూర్య' ఉత్తరాంధ్ర ప్రధానప్రతినిధి

నేను ఎమ్మెల్యేగా గెలవడం నిల్లేరుపై నడక. ఇక మంత్రి పదవికోసం కసరత్తు ఎలా మొదలెట్టాలి. అధినేత దృష్టిలో పడి ప్రసన్నం చేసు కుని పోర్టుపోలియో ఎలా సాధించాలి అన్న చందంగా ఉంది ఇప్పుడు జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న విపక్ష అభ్యర్థుల పరిస్థితి. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని ఇదే తమ విజయానికి శుభసూచకమన్న భావంతో కూటమి అభ్యర్థులు ప్రచారంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఉత్తరాంధ్ర ప్రాంతంలో కొన్ని నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి స్పష్టమవుతోంది. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావం ఎన్నికల ప్రచారంపై పడిందని చెప్పక తప్పదు. కొందరు అభ్యర్థులు ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ ప్రచారంలో పాల్గొంటున్నారు. కొందరు మాత్రం ఉదయం పూట ప్రచారానికి డుమ్మా కొట్టి సాయంత్రం వేళ కొన్ని ప్రాంతాల్లో నామకా వాస్తు ప్రచారంలో పాల్గొంటున్నారు. తమల్ని కలవడానికి వస్తున్న క్యాడర్ పట్ల కొంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎలాగూ గెలిచే అవకాశాలు మొండుగా ఉన్నాయి ఒక సొమ్ము లెందుకు ఖర్చు చేసుకోవడం అన్న భావంతో పార్టీ ఫండ్ ఇంకా ఇవ్వలేదు ఏదో రకంగా చూద్దాం.. చేద్దాం అంటూ ఖర్చుకు వెనకాడుతున్నారన్న తెలుస్తోంది. ఇదిలా ఉండగా అధికార పార్టీ అభ్యర్థుల వ్యహార శైలి మరోలా ఉంది. విశాఖ, అనకాపల్లి జిల్లాలకు చెందిన అధికార పార్టీ అభ్యర్థులు ఎలాగూ ఓటమి తప్పదు. ఎన్నికలకు డబ్బు ఖర్చు చేయడం దండగన్న భావనతో ప్రచారానికి సైతం వెనకడుగు వేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. కనీసం వీరు మీడియా కంటపడకుండా తప్పించుకు తిరుగుతున్నారని చెప్పక తప్పదు. నగరానికి చెందిన అధికార పార్టీ అభ్యర్థి నోటుతో ఓటును ఎలాగైనా సాధించగలనన్న భావనతో ఇప్పటికే కోట్ల రూపాయలను నియోజకవర్గంలో వెదజల్లారన్న విమర్శలు ఉన్నాయి. అయితే ఎన్నికల తేదీ తగ్గర పడుతున్న ఈ సమయంలో సదరు అభ్యర్థి 'పంపిణీ' ని నియంత్రించారని సమాచారం. దీనికి తోడు స్వపక్షానికి చెందిన కొందరు నాయకులపట్ల ఈ అభ్యర్థి వ్యహార శైలి తీవ్ర అభ్యంతరకంగా ఉందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హ్యాట్రిక్ వీరుడిగా పేరుపొందిన ప్రతిపక్ష పార్టీ అభ్యర్థిపై విజయం సాధించడానికి సామ దాన దండోపాయాలతో విజృంభిస్తున్న సదరు నేత విజయావకాశాలపై ఇప్పటికే కోట్ల రూపాయల్లో పందాలు రాష్ట్ర వ్యాప్తంగా కాస్తుండడం విశేషం. ఇక నగరంలోని నార్త్ నియోజకవర్గం పరిస్థితి వేరుగా ఉంది. అధికార పార్టీ మిగతా 2లో

గంటాతో తంటానే..!
ఎక్కడ గెలిస్తే అక్కడ ఇన్‌చార్జ్ పాలనే-గెలిచాక కనిపించని 'గంటా'
-ఇన్‌చార్జ్‌లతో నడిపించేస్తుంటారు -వైసీపీ ప్రచారంలో ఇదే హైలైట్

(సూర్య బ్యూరో-విశాఖపట్నం)

భీమిలి నియోజకవర్గం నుంచి అతికష్టంమీద చివరి నిముషంలో టికెట్ దక్కించుకొన్న మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఇప్పటివరకూ అపజయమన్నదే ఎరుగని విజేత. ఐదు పర్యాయాలు.. ఐదు నియోజకవర్గాలు, పలు పార్టీలు మారినా అయనకు ఎన్నికలలో తిరుగే లేదు. ఎన్నికల మేనేజ్‌మెంట్ మాత్రం బాగానే చేసేస్తారు అనే వాదన వుంది. అయినా, టికెట్ కోసం ఎందుకంత అష్టకష్టాలు పడాల్సివచ్చింది? ఇప్పుడు కూడా ప్రచారంలో కార్యకర్తలు ఎందుకంత సన్నిహితంగా దగ్గరకు రాలేకపోతున్నారు? అనే ప్రశ్నలకు సమాధానాలున్నా.. సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. 'గంటా' చుట్టూ వుండే కోటరీయే ఆయనకు బలమైన శత్రువు. ప్రజలకు ఆయనకు మధ్య పెద్ద అడ్డుగోడ కూడా అదే.

గెలిచిన వెంటనే ఇన్‌చార్జ్ నియామకం!

గంటా శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలిచిన వెంటనే ఆయన ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గానికి ఒక ఇన్‌చార్జ్‌ని నియమించేస్తారు. నియోజకవర్గంలో దైనందిన సమస్యలు పరిష్కరించాలనే తపన, నియోజకవర్గంలో విస్తృతంగా తిరిగే తీరికా, జనాన్ని కలిసే ఓపికా ఆయనకుండవు. అందుకే తన బంధువు లేదా వ్యాపార భాగస్వామికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించేసి.. ఆయన తన సొంత వ్యవహారాలలో బిజీ అయిపోతారు. ఓటేసి గెలిపించిన గంటా దగ్గరకు కాకుండా... పనులు, పైరవీల కోసం ఆయన నియమించిన ఇన్‌చార్జుల వద్దకే వెళ్లాలి. వాళ్లు చెప్పనట్టే చేయాలి. వాళ్ళను మంచిచేసుకోవాలి కూడా..

ఇప్పుడు విజయ్.. అంతకముందు భాస్కర్

ప్రజారాజ్యం నుంచి అనకాపల్లి ఎమ్మెల్యేగా గంటా 2009లో విజయం సాధించగానే తన వ్యాపార భాగస్వామి అయిన ప్రత్యూషా అసోసియేట్స్ డైరెక్టర్ పరుచూరి భాస్కరరావును ఇన్‌చార్జ్‌గా నియమించారు. అనకాపల్లి కార్యాలయం బాధ్యతలు మిగతా 2లో

కూటమిని వెంటాడుతున్న ఓటమి
క్యాడర్‌కు గుర్తింపు కరవు!
నాయకుల మధ్య గ్రూపుల కుమ్మలాటలు.?
కల్లబొల్లి కబుర్లు చెబుతూ జేబులు నింపుకుంటున్న ఘనులు

అనకాపల్లి, మే 1, మేజర్ న్యూస్: అనకాపల్లి నియోజకవర్గంలో కూటమిని ఓటమి భయం పట్టుకుంది. కూటమిలోని మూడు పార్టీల నాయ కులు ఆరు గ్రూపులుగా చీలిపోయిన సంగతి విదితమే. అధిచాలనట్టు నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట ముంచెందుకు ఆయా గ్రూ పుల నాయకులు తమ సొంత అజెండాను సం పూర్ణం చేసుకునేందుకు చూస్తున్నారు తప్పా కూటమి పొత్తు ధర్మాన్ని పూర్తిగా విస్మరించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎంతసేపు మిగతా 2లో

కూటమిలో కనిపించని జోష్
తెలుగు తమ్ముళ్లలో నైరాశ్యం -వైసీపీ బాట పడుతున్న దేశం-విభజించి పాలిస్తున్న సుందరపు

అనకాపల్లి, మే 1, మేజర్ న్యూస్ : ఎలమంచిలి నియోజకవర్గం కూటమి లో ప్రారంభంలో ఉన్న జోష్ ఇపుడు కనిపించడం లేదు. నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే కన్నబాబు ను ఢీ కొనే శక్తి జనసేనకు లేదన్నది అందరికీ తెలిసిన సత్యమే. ప్రధానంగా జనసేన అభ్యర్థి సుందరపు దేశం పార్టీ ఓటు బదాలాయింపు పైనే ఆధారపడ్డారన్నది బహిరంగ విషయమే. కానీ తెలుగు తమ్ముళ్ళు వైసీపీ బాట ఎందుకు పడుతున్నారు ? దేశం పార్టీ లో వర్గపోరు గురించి అందరికీ తెలిసిందే. అయితే సుందరపు కొంతమందిని మాత్రమే గుర్తించి వారిని సంతృప్తి పరచడం తో దేశంలో ముసలం మొదలైంది. దీర్ఘకాలంగా పార్టీ లో కొనసాగుతుండడం వలన పార్టీ ని వీడలేక చాలామంది స్తబ్దుగా ఉండిపోగా మరికొందరు వైసీపీ మిగతా 2లో

అవినీతి రహిత, రాగద్వేషాలకు అతీతంగా
సేవ చేసే నాయకురాలు రెడ్డి శాంతి

6 లో

దాసన్న కోడళ్ళు వెంట
కదిలిన మహిళాలోకం
-సత్యవరంలో ధర్మాన శ్రావణి,గ్రీష్మలకు అపూర్వ స్వాగతం.

దాహం కేకలు..
గుక్కెడు నీళ్ల కోసం ఆరాటం
-వ్యవసాయ పంప్ సెట్ల వైపు ఎదురుచూపు
- మబగాం గ్రామపంచాయతీలోత్రాగు నీటి వెతలు

6 లో

నడిపించే నాధుడు లేక టీడీపీ డీలా..!
ఓటు బ్యాంకు ఉన్న పట్టింపు లేని పరిస్థితి
ఇదీ పార్వతీపురం నియోజకవర్గ అనిచ్చితి

పార్వతీపురం, మే 1, మేజర్ న్యూస్.. పార్వతీపురం నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీకి గడ్డు పరిస్థితి నెలకొందా.. పార్టీని నడి పించే పెద్ద తలకాయలు కరువ య్యారా.. ద్వితీయ శ్రేణి నాయ కత్వం ఎవరికి వారే యమునా తీరు అన్నచందమా.. అన్నీ ఉండి అల్లుడి నోట్లో శని అన్న విధంగా ఉందా అంటే అవుననే సమాధా నాలు వినిపిస్తున్నాయి. ఫలితంగా రానున్న ఎన్నికల్లో ప్రజల్లో కూట మి పార్టీ పట్ల ఆదరణ, అధికార పార్టీ పట మిగతా 2లో

కార్మికులకు కాత్తపల్లి
గీత మేడే శుభాకాంక్షలు
అరకులో మీడియాతో అరకు ఎంపీ అభ్యర్థి

2 లో

జగనన్నను మళ్లీ
సీఎం చేయడమే మన లక్ష్యం

2 లో

అభివృద్ధికి సంక్షేమానికి
ఓటు వేయండి...
- యాదవ వర్గానికి సముచిత స్థానం కల్పించింది వైసీపీనే
- 29వ వార్డు ప్రచారంలో , వాసుపల్లితో పాల్గొన్న బొత్స ఝాన్సీ, మేయర్ హరి వెంకట కుమారి

2 లో

కూటమి అభ్యర్థి
బెదిరింపులకు భయపడకండి
-వ్యాపారస్తులు, ఉద్యోగులు, ఆర్ పీ లకు హెచ్చరించినట్టు
-పత్రికల్లో చదివా -వైసీపీ అండగా నిలుస్తుంది
-ఓటమి భయంతో దిగజారుడు రాజకీయాలు

2 లో

చంద్రబాబు కు ఓటేస్తే సంక్షేమ పథకాలకు ముగింపు పలికినట్లు:

2.70 కోట్లు డిబటి ద్వారా నేరుగా అక్కాచెల్లెమ్మ ఖాతాలోకి జమ

బొబ్బిలి సిద్ధం సభలో మాట్లాడిన జగన్మోహన్ రెడ్డి

బొబ్బిలి/విజయనగరం బ్యూరో మే 01 మేజర్ న్యూస్:మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఓటేస్తే సంక్షేమ పథకాలకు ముగింపు పలికినట్లు, అదే మీ బిడ్డకు ఓటేస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం బొబ్బిలి లో జరిగిన సిద్ధం సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అయిదేళ్ళ కాలంలో 2 కోట్ల 70 లక్షలు డిబిటి ద్వారా నేరుగా అక్కాచెల్లెమ్మ ల ఖాతాలోకి ఎలాంటి లంచాలు లేకుండా అకౌంట్ లో వెయ్యడం జరిగిందని తెలిపారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వం హయాంలో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని 2014 మేనిఫెస్టో ను చూపిస్తూ పలు ఆరోపణలు చేశారు. ముఖ్యంగా పూర్తి గా రుణం మాఫీ చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేయలేదా అని ప్రజలను అడిగారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి కింద నెలకు 2 వేలు రూపాయలు ఇచ్చారా అని, మహాలక్ష్మి పథకం కింద ఆడపిల్ల పుడితే 25 వేలు వేస్తామన్నారని వేసారా అని పలు ఆరోపణలు చేశారు. అలాగే ఇంటి స్థలం కింద రెండు సెంట్లు ఇస్తామని ప్రజలను చంద్రబాబు మోసం చేసిన విషయాన్ని ప్రజలకు గుర్తు చేశారు. మరల ఈ ఎన్నికల్లో సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు నాయుడు, దత్త పుత్రుడు పవన్ కళ్యాణ్ మీ ముందుకు వస్తున్నారని వారి మాటలను నమ్మవద్దని సూచించారు. అనంతరం ఈ ఎన్నికలు లో 175 అసెంబ్లీ,25 పార్లమెంటు స్థానాలు వైఎస్సార్ సీపీ గెలుచుకొని చరిత్ర సృష్టిస్తుందని జగన్మోహన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. బొబ్బిలి ఎంపి అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి శంభంగి వెంకట చిన అప్పలనాయుడు లను ప్రజలకు పరిచయం చేసారు. అనంతరం ఫ్యాన్ ను చూపిస్తూ ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి బొత్స సత్యనారాయణ, ఉత్తరాంధ్ర కో కన్వీనర్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సంక్షేమానికిఓటు వేయండి..

విశాఖపట్నం, మే 1. మేజర్న్యూస్శ విద్యా వైద్యం ఉపాధి తో పాటు రాష్ట్ర అభివృద్ధి పిల్లల భవిష్యత్తు మెరుగుపడాలంటే మళ్ళీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావాలని విశాఖ పార్లమెంటరీ అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. వాసుపల్లి గణేష్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డు అధ్యక్షుడు పేదల వాసు ఆధ్వర్యంలో బుధవారం 29వ వార్డు ప్రచారానికి బొత్సా ఝాన్సీ తో పాటు, నగరమేయర్ గొలగాని హరి వెంకట కుమారి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు హాజరై ఇంటింటా ప్రచారం చేశారు. ముందుగా గజమాల వేసి 29వ వార్డు నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రజలు ఎక్కడికక్కడ పూలమాలలు వేసి హారతులు ఇచ్చి బ్రహ్మరథం పట్టారు. సందర్భంగా బొత్సా ఝాన్సీ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ అందించే మేనిఫెస్టో పవిత్ర గ్రంథంలా భావించే జగనన్నకు మనమంతా బలపరుచుకోవాలన్నారు. విశాఖ అభివృద్ధికి పార్లమెంటులో గల మెత్తె మీ విశాఖ ఆడపడుచు గా, దక్షిణ ప్రజల బాగోగుల కోసం నిత్యం తపించే మీ వాసుపల్లి ని అఖండ మెజార్టీతో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారీ మాట్లాడుతూ 29 వ వార్డులో అత్యధికంగా ఉన్న యాదవ కమ్యూనిటీ అంతా వాసుపల్లి కి మద్దతుగా జగనన్న అండగా ఉండాలని కోరారు. వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ కులం మతం పార్టీలు చూడకుండా నేరుగా ప్రజల ఖాతాల్లోకి సంక్షేమాన్ని అందించిన జగనన్నకి ప్రజలు ఓటు వేసి గెలిపించుకుంటామని ఎక్కడికి వెళ్ళినా, ఏ నోట విన్న జననేత మాటే తమ ప్రచారానికి ఉత్సాహాన్ని అందిస్తుందన్నారు. ప్రచారంలో భాగంగా జిల్లా జడ్జి కోర్టు లైన్ లో ఉన్న ఫుట్పాత్ వద్ద ఉన్న చెప్పులుకుట్టుకునే మాదిగ కార్మికుడితో కూర్చుని మాటామంతి చేస్తూ బ్యాగు కుడుతూ వినూత్న ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ వడ్డాది మధుసూదన్ రావు, 29వ వార్డు నాయకులు కంటముచ్చు సాగర్, తమ్మినేని శ్రీను, బెవరా మహేష్, నీలాపు లక్ష్మి, అడపా శివ, రాపాక శీను, బుల్లెట్ రవి, సూర్య తదితరు పాల్గొన్నారు

'గంటా'తో తంటానే..!

(మొదటి పేజీ తరువాయి)

ఆయనకు అప్పగించి 'గంటా' ప్రశాంతంగా విశాఖలో వుండేవారు. అప్పుడప్పుడు చుట్టపుచూపుగా వెళ్లివస్తుండేవారు. 2014లో భీమిలి నుంచి విజయం సాధించి మంత్రి పూర్తి సమయం పనిచేసినప్పుడు కూడా భీమిలి ఇన్‌చార్జ్‌గా మేనల్లుడు విజయ్‌ను నియమించారు. భీమిలి కార్యాలయం బాధ్యతలు, నియోజజక వర్గం బాధ్యతలు విజయ్‌కే అప్పగించారు. భీమిలిలో విజయ్‌ను కలసినా పని కాకపోతే జనం విశాఖ వచ్చి 'గంటా'ను కలవాల్సివచ్చేది.

పక్కనే ఉన్న 'ఉత్తర' వైపు కన్నెత్తి చూడలేదాయే..

2019లో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి ఎన్నికైన తరువాత ఇన్‌చార్జ్‌గా విజయ్ ఇక్కడకు వచ్చేశారు. కరోనా రావడం, విశాఖ ఉక్క ప్రైవేటీకరణ ప్రయత్నాలు ప్రారంభం కావడంతో ఆయన నియోజక వర్గాన్ని పూర్తిగా వదిలేశారు. ఎం.వీ.పీ కాలనీలోని తాను వుండే ఇంటినుంచి కిలో మీటర్ దూరంలోనే ఉత్తర నియోజకవర్గం వున్నా.. పట్టించుకోకుండా పూర్తిగా వదిలేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాజీనామా చేసేశాననే సాకుతో మూడేళ్ల పాటు నియోజకవర్గాన్నే కాదు, క్రీయాశీలక రాజకీయాలను కూడా వదిలేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో కాస్త బయటకు వచ్చి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అరెస్టు సమయంలో యాక్టివ్ అయిన 'గంటా'ను ఉత్తర నియోజకవర్గ ప్రజలు తమ శాసనసభ్యుడు ఈయనే అన్న విషయాన్నే మరిచిపోయారు. ఈ ఐదేళ్లు గంటాపై ఓడిపోయిన వైపీపీ నేత కేకే రాజు అనధికార ఎమ్మెల్యేగా చలామణి అవుతూ.. ప్రజా సమస్యలను పరిష్కారంలో ముందుంటూవచ్చారు. ఉత్తర నియోజక వర్గంలో ఏ మాత్రం తనకు పట్టు లేదన్న సంగత తెలిసి అక్కడి నుంచి ఈ సారి తాను పోటీ చేయనని ప్రకటించేసి అధిష్టానంపై వియ్యంకుడు నారాయణ ద్వారా వత్తిడి తెచ్చి భీమిలి సీటు సాధించారు.

అదే వైసీపీ ప్రచారాస్త్రం

గంటా శ్రీనివాసరావుకు ఓటేసి గెలిపిస్తే ఎమ్మెల్యే ఎవరూ? అని వైసీపీ నేతలు ఇప్పుడు ప్రశ్నిస్తున్నారు. గెలిచిన తరువాత గంటా కనిపించరని, విజయ్‌నో, సత్యానో ఇన్‌చార్జ్‌గా పెట్టేసి సొంత పనులు, ప్రయాణాలలో బిజీగా వుంటారని చేస్తున్న ప్రచారానికి మంచి స్పందన లభిస్తుంది. గంటాను కలవాలంటే నియోజకవర్గంలో సాధ్యం కాదని, విశాఖ వెళ్లి ఆయన ఇంటి ముందు గంటలకు గంటలు వేచి వుండాలని ప్రత్యర్థి అవంతి శ్రీనివాస్ పదే పదే వ్యాఖ్యానిస్తున్నారు.

కూటమి అభ్యర్థి బెదిరింపులకు భయపడకండి

పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్

విశాఖపట్నం, మే 1: కూటమి అభ్యర్థి గణబాబు బెదిరింపులకు ఎవరూ భయపడ వద్దని, అందరికి వైసీపీ అండగా ఉంటుందని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ భరోసా ఇచ్చారు. వ్యాపార సంస్థలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, ఆర్ పీ లను లొంగదదీసుకునేందుకు బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పలు పత్రికల్లో చదివానని అన్నారు. ఓటమి భయంతోనే ఇలాంటి అరాచక రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బెదిరిపులకు బెదరవద్దని, తాము అండగ ఉంటామని తెలిపారు. 91 వ వార్డు రామకృష్ణ నగర్, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, వార్డు కార్పొరేటర్ కుంచె జ్యోత్స్న, వార్డు అధ్యక్షులు గుణిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయన ఇంటింట ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ పార్టీకి మద్దతు తెలిపినందుకు వర్తక సంఘం సభ్యులు, వ్యాపారస్తులను ఉద్యోగస్తుల్ని కాంట్రాక్టర్ ల ని స్థానిక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గణబాబు బెదిరించ డం దారుణమని, అప్రజాస్వామ్యమని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ విజయం తద్యమని దీమా వ్యక్తం చేశారు. పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ కి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. గత పదేళ్ల కాలంలో గణబాబు చేసిందేమీ లేదని, ప్రజలు విసిగిపోయారని అన్నారు. ప్రజా ప్రతినిధి కాకపోయినా, ?265 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. అలాగే బడుగు, బలహీన వర్గాలకు ఆర్థికంగా ఆదుకునే కార్యక్రమాలు చేసినట్టు వివరించారు. వైసీపీకి ప్రజా మద్దతు మెండుగా ఉందని, పశ్చిమలో వైసీపీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రచార కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమిలో కనిపించని జోష్

(మొదటి పేజీ తరువాయి)

కండువాలు కప్పుకుంటున్నారు. గ్రామ కమిటీలకు ఖర్చుల నిమిత్తం ఇవ్వడం, ఆ డబ్బు ను కొందరు సద్వినియోగం చేయగా మరికొందరు ఖర్చు చేయకపోవడంతో కార్యకర్తలలో అసంతృప్తి ఒక కారణం. అలాగే సుందరపు కొందరు ముఖ్య నాయకులను మాత్రమే సంతృప్తి పరచడం తో మరికొందరు నాయకులు మండిపడుతున్నారు. కార్యకర్తలకు మీదారి మీరు చూసుకోండని చెబుతున్నట్లు సమాచారం. ప్రగడ కు సీటు ఇవ్వలేదని మరి కొందరిలో ఆగ్రహం కనిపిస్తుంది. నియోజకవర్గం నాయకులు ప్రగడ, పప్పల కూడా అధినేత ఆదేశాలు కాదనలేక మొక్కుబడిగా సుందరపుతో తిరుగుతున్నారని తెలుస్తోంది.

నియోజకవర్గంలో కన్నబాబు కు వర్గపోరు లేకపోవడం బాగా కలిసివచ్చింది. ప్రసాదు వర్గీయులలో కొంతమంది ఎమ్మెల్యే కన్నబాబు తో కలిసిపోయి ప్రచారాలలో తిరుగుతున్నారు. మరి కొంతమంది మాత్రం జనసేనలో చేరిపోయారు. వర్గపోరు లేకుండా ప్రశాంతంగా కన్నబాబు ప్రచారం చేసుకుపోతుంటే ఇంటి పోరు సుందరపును వెంటాడుతుంది. ఈ పరిస్థితుల్లో తెలుగు దేశం నుంచి ఓటు బదలాయింపు జరగడం అన్నది అసాధ్యమనే చెప్పాలి. పరిస్థితులు ఇంత అధ్వాన్నంగా ఉంటే అత్యధిక మెజారిటీతో గెలుస్తానని సుందరపు చెప్పడం నిజంగా హాస్యాస్పదంగా ఉందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

నిర్లక్ష్యానికి తప్పదు భారీ మూల్యం!

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలైనా రెట్టించిన ఉత్సాహంతో అయిదేళ్ళుగా తానే ఎమ్మెల్యే అన్న రీతిలో ప్రజలతో మమేకమైన అధికార పార్టీ అభ్యర్థి ఈ ఎన్నికల్లో తన విజయాన్ని ఎవ్వరూ నిలువరించలేరన్న ధీమాతో వ్యహరిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి ప్రజల మధ్య ఉంటున్న సదరు నేత అర్ధరాత్రి వరకూ ప్రచారంలో మునిగితేలుతున్నారు. ఇక కూటమి అభ్యర్థి వ్యవహార శైలి అందుకు పూర్తిగా భిన్నంగా ఉందన్న విమర్శలు ఉన్నాయి. విజయనగరానికి చెందిన ఓ అధికారపార్టీ అభ్యర్థి ప్రచారానికి దుమ్మా కొట్టి దేవుడిపై భారం వేస్తూ పూజలు, హోమాల నిర్వహణలో మునిగి తేలుతున్నారు. తనను కలవడానికి వస్తున్న క్యాడర్‌పై చిర్రుబుర్రు లాడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తన నియోజకవర్గంలోని పరిశ్రమలు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి ఎన్నికల ఫండ్ గా పెద్ద మొత్తాలను రాబడుతున్నట్టు సామాచారం. ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ సాధించాలన్న ధ్యాసే ఈ అభ్యర్థికి లేదని సొంతపార్టీకి చెందిన వారే వ్యాఖ్యలు చేయడం కొసమెరుపు. ఇతగాడి వ్యవహార శైలే ప్రత్యర్థికి అధికంగా లాభిస్తోందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఒక అధికార పార్టీ అభ్యర్థి తీరు తీవ్ర అభ్యంతర కరంగా ఉందన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. మీడియా వేదికగా ప్రతిపక్షాలపై ఆయన చేసిన, చేస్తున్న తీవ్ర వ్యాఖ్యల్లానే నియోజకవర్గంలోని స్వపక్ష నాయకులపై నోరు పారేసుకుంటున్నారన్న విమర్శలు వున్నాయి. నిన్న మొన్నటి వరకూ ఇంటిపోరుతో ఇబ్బంది పడ్డ ఈనేత అధిష్టానం జోక్యంతో తాత్కాలికంగా ఉపసమనం పొందినట్టు వార్తలు హల్‌చెల్ చేస్తున్నాయి. ఈనేత తీరు మారకుంటే ఇబ్బంది తప్పదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇక కూటమి అభ్యర్థి ఒకరు వ్యవహార శైలి కూడా ఇంచుమించు ఇదే రీతిన ఉందని మహిళా అభ్యర్థికి కనీసం పోటీ ఇవ్వడంలో విఫలమవుతున్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇతగాడికి కూడా స్వపక్షానికి చెందిన వారే సహాయ నిరాకరణ చేస్తున్నారన్న తెలుస్తోంది.

దాసన్న కోడళ్ళు వెంట కదిలిన మహిళాలోకం

నరసన్నపేట మే1 (మేజర్ న్యూస్):ఎంతోకాలంగా.... ధర్మాన కుటుంబానికి అండగా నిలిచిన సత్యవరం గ్రామమిది.. మా మామయ్య కృష్ణదాస్ కు మరోసారి మద్దతు నివ్వండి.. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ గెలిపించండని... ధర్మాన కృష్ణ దాస్ కోడళ్ళు ధర్మాన శ్రావణి, ధర్మాన గ్రీష్మ, లు గ్రామస్తులకు విజ్ఞప్తి చేస్తూ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం ఉదయం నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధి సత్యవరం గ్రామంలో ధర్మాన కృష్ణదాస్ కోడళ్ళు శ్రావణి, గ్రీష్మ లు వందలాది మంది మహిళలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వెంటనడవగా సత్యవరం గ్రామం జన హోరెత్తింది. వీధులన్నీ జనాలతో కిక్కిరిసిపోయాయి. ఇంటింటా నుదుట కుంకుమ తిలకాలు, కర్పూర హారతులతో ముంచెత్తారు. మహిళాలోకం వెళ్ళువెత్తగా.... సత్యవరం మురిసిపోయింది. ఈ సందర్భంగా కోడళ్ళు శ్రావణి, గ్రీష్మ లు మాట్లాడుతూ సత్యవరం గ్రామానికి రోడ్లు, డ్రైనేజీలు, ఇంటింటికి త్రాగునీటి వంటి ఎన్నో సంక్షేమఅభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. సత్యవరం గ్రామ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి క్రిష్ణదాస్ మామయ్యకు ఓటు వేయాలని... అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కగా..

ఈరోజు దాసన్న ఎన్నికల ప్రచారానికి.... తన సోదరుడు ధర్మాన రామదాసు కుమార్తె వైదేహి కూడా హాజరై మా దాస్ పెదనాన్నను గెలిపించండని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి క్రిష్ణవేణి మురళీ, జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ రామారావు, సుడా చైర్మన్ కోరాడ ఆశాలత గుప్త, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు హైమావతి అప్పన్న, వైస్ ఎంపీపీ పాగోటి జయలక్ష్మి రాజారావు, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు సవర శైలజ , మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్, పట్టణ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సాయి ప్రసాద్, యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, రైస్ మిల్లర్స్ అధ్యక్షులు తంగుడు జోగారావు, ఎంపీటీసీలు నేతింటి రాజేశ్వరరావు , వైశ్యరాజు కేశవరాజు, డేవిడ్ , వార్డు సభ్యులు సీర లక్ష్మీనారాయణ, ఇప్పిలి నీలం, రఘు పాత్రుని శ్రీధర్, తమదాన బాలకృష్ణ , సత్యవరం స్థానిక నాయకులు కార్యకర్తలు, మహిళలు,నరసన్నపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమిని వెంటాడుతున్న ఓటమి భయం?

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి పాలన పై విమర్శలు చేయడమే తప్ప, నియోజకవర్గంలో ప్రధాన సమస్యలపై మాట్లాడకపోవడాన్ని కూటమిలో నాయకులే తప్పు పడుతున్నారు. ఒక వైపు కూటమి పొత్తు పేరుతో నమ్మించి నట్టేట ముంచేందుకు పలువురు చిల్లర నాయకులు ఇప్పటికే వీరిలో చేరి జేబులు నింపుకోవడానికి చూస్తున్నట్లు బోగట్టా! ఓటర్లను మాయ చేసే మంత్రాలు తమ వద్ద ఉన్నాయంటూ కొణతాల వ్యవహారాలు చూసే వ్యక్తుల వద్ద చేరి జేబులు నింపుకొనే వారికే ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. కాగా కార్యకర్తలకు కనీస గుర్తింపు లేదని, ఓటరుగానైనా సరే గుర్తించడం లేదంటూ మండిపడుతున్నారు.

అలాగే ఎండల్లో ప్రాణాలు అవిసెలా ప్రచారం నిర్వహిస్తున్నప్పటికీ దిగువ స్థాయిలోని టీడీపి, జనసేన, బీజేపీ క్యాడర్ కు మంచి నీళ్ళు కూడా ఇవ్వడం లేదని వాపోతున్నారు. కూటమి పొత్తులో భాగంగా గెలుపు కోసం పని చేస్తున్నప్పటికీ నేతలు గుర్తించడం లేదంటూ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పార్టీతో సంబంధం లేని అనుచరుల మాటే నాయకులు వింటున్నారు తప్ప క్యాడర్ మాట లెక్కచెయ్యడంలేదని మరి కొందరి మనోవేదన. ఇలా అయితే కూటమికి ఓటమి తప్పదని, కనీసం గుర్తింపు లేనప్పుడు మాకు ఎందుకు సేవ అంటూ పలువురు కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు

పెందుర్తి నియోజకవర్గం సమస్యలు తీరుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పెనాల్టీలను రద్దు చేస్తామని ఆటో డ్రైవర్లు కు సంవత్సరానికి 15 వేల రూపాయలు ఇస్తామని అన్నారు .అలాగే వాహనాలకు గ్రీన్ టాక్స్ తగ్గిస్తామని బ్యాడ్జీ కలిగిన రీవేకి కలిగిన డ్రైవర్లకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి సొంత వాహనదారులను చేస్తామని మున్సిపాలిటీలు పంచాయతీలలో ప్రజలకు ప్రధాన సమస్యగా మారిన చెత్త పన్నును రద్దు చేస్తామని అన్నారు .అసంఘటిత కార్మికులకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించడం వంటివి చేసి వాళ్ళ సంక్షేమానికి పాటుపడతామని అన్నారు. గ్రామ పంచాయతీలకు చెందిన 8వేల కోట్ల రూపాయలు 15వ ఆర్థిక సంఘం నిధులను వైసీపీ ప్రభుత్వం సొంతానికి వాడుతుందని ఇకపై తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇటువంటివి జరగనీయమని కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామపంచాయతీలకు నిధులు వచ్చే విధంగా చూసి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుదటమి అన్నారు.కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆధ్వర్యంలో కి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాగానే పెందుర్తి ప్రధాన సమస్యలపై ఎమ్మెల్యేగా గెలిపిస్తున్న పంచకర్ల రమేష్ బాబు తో పాటు తాను కూడా ప్రభుత్వం ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని అన్నారు. ఇక అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా సీఎం రమేష్ ను గెలిపించడం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి మరింత సహాయ సహకారాలు అందించినట్లు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు .అనకాపల్లి ఎంపీగా సీఎం రమేష్ ఈ ప్రాంతంలో అనేక నూతన పరిశ్రమల ఏర్పాటు, స్థానికులకే ఉపాధి అవకాశాలు స్థానిక యువతకు స్కిల్ డెవలప్మెంట్ లో తగిన శిక్షణ శిక్షణ నిర్వహించే విధంగా కేంద్ర ప్రభుత్వ నిధులను ఖర్చు చేయించి ఈ ప్రాంతాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తారని అన్నారు. ప్రజలందరూ ఎన్నికలలో సీఎం రమేష్ ను అనకాపల్లి ఎంపీగా గెలిపించుకునేందుకు కమలం గుర్తుకు ఓటు వేయాలని అలాగే పెందుర్తి నియోజకవర్గంలో పంచకర్ల రమేష్ బాబును గెలిపించుకునేందుకు గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో వీరు ఇరువురిని గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధికి భాటలు వేయాలని అన్నారు.

దాహం కేకలు.. గుక్కెడు నీళ్ల కోసం ఆరాటం

నరసన్నపేట/ పోలాకి మే 1 (మేజర్ న్యూస్): మండుతున్న మండు వేసవిలో త్రాగునీరు లేక విలవిలలాడుతున్న గ్రామం, వ్యవసాయ విద్యుత్ పంపుసెట్లు ఎప్పుడు పని చేస్తాయా అని ఎదురు చూసి సుదూర ప్రాంతంలో ఉన్న వాటి దగ్గరకు వెళ్లి బిందులతో బకెట్లతో పడరాని కష్టాలు పడుతూ గుక్కెడు తాగునీటి కోసం గ్రామస్తుల పడుతున్న వెతలుఅన్ని ఇన్ని కావు, మౌలిక వసతులు కల్పనలోముందున్నామని చెప్పుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుకనీసం త్రాగునీరు కల్పించడంలో విఫలమయ్యాయని తెలుసుకో లేకపోవడం విడ్డూరం. కనీసం ఒక గ్రామానికి త్రాగునీరు లేదు అని తెలుసుకోవలసిన బాధ్యత మరచిన అధికారులు ప్రజా ప్రతినిధులు. విషయంలోకి వెళితే పోలాకి మండలం మభగాం పంచాయతీ ఖాన్ సాహేబు పేట(కాంచీపేట) వాసులు గుక్కెడు తాగునీటి కోసం దూరాన ఉన్న పొలాలలో ఉన్న వ్యవసాయ బావులు దగ్గరకు పొలం గట్ల వెంబడి బిందెలతో త్రాగునీరు తెచ్చుకుంటూ నానా అవస్థలు పడుతున్నారు. వృద్ధులు పిల్లలు మహిళలు పొలం గట్ల వెంబడి నడవలేక నీరు తెచ్చుకోలేక పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఖాన్ సాహెబ్ పేట వాసులకు త్రాగునీటి కష్టాలు కొన్ని సంవత్సరాలుగా వెంటాడుతున్నాయి. గ్రామంలో నిర్మించిన విద్యుత్ సహాయముతో పనిచేసే రెండు మోటార్ బోర్వెల్స్ ప్రస్తుతం పని చేయకపోవడం, వల్ల గ్రామంలో త్రాగునీటి ఇబ్బంది తీవ్ర స్థాయికి చేరింది. మబగాం గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలకు జలజీవన్ మిషన్ ద్వారాఇంటింటి కులాయి ఏర్పాటుచేసిన అధికారులు, కాంచీపేటలో మాత్రం ఎందుకో ఈ సౌకర్యం కల్పించలేదు. ఓట్లు వేటలో ఇల్లు తిరుగుతున్న నాయకులు వీరి త్రాగునీటి కష్టాలు కోసం మాత్రం పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇరు పార్టీలు చెందిన నేతలు ఎమ్మెల్యేలుగా మంత్రులుగా మా పంచాయతీ పరిధిలో నివసిస్తున్నా మా గ్రామానికి మాత్రం త్రాగునీరు అందనంత ఎత్తులో ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాం అని చెప్పుకునే నాయకులు అధికారులు, ప్రజలందరికీ కనీస అవసరమైన తాగునీటి సౌకర్యాలు కల్పించడంలో కూడా విఫలం కావడం, చిన్న గ్రామానికి సురక్షితమైన త్రాగునీటిని అందించలేకపోవడం అమానుషం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచేందుకు అనేక పథకాలు రూపొందిస్తున్న ఇంకా కాంచీపేట లాంటి గ్రామాలలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో విఫలమవడం విడ్డూరం. ఇప్పటికైనా తమ ఆవేదన అర్థం చేసుకుని గ్రామాన్ని ఒక్కసారి పరిశీలించి త్రాగునీటి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు అధికారులకువిన్నవించుకుంటున్నారు.

కార్మికులకు కొత్తపల్లి గీత మేడే శుభాకాంక్షలు

అరకు: కార్మికులకు అరకు ఎంపీ కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీత మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఆమె అరకులో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో యువజనులు, శ్రామికులు, రైతుల్ని అన్ని విధాలుగా మోసం చేసి, నిర్వీర్యం చేసిన పార్టీగా వైసీపీ నిలిచిపోతుందని ఆరోపించారు. రైతులకు కేటాయించాల్సిన నీటి కోసం కూడా కనీసం పట్టించుకోలేదని విమర్శించారు. ఈ నియోజకవర్గ పరిధిలోని 7 నియోజకవర్గాల్లో ఎన్నికల పర్యటన విజయవంతంగా జరుగుతోందని, ఎన్డీఏ కూటమి ఏర్పాటుతో ప్రజా వ్యతిరేక పాలన అంతానికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని కొత్తపల్లి గీత తెలిపారు.

జగనన్నను మళ్లీ సీఎం చేయడమే మన లక్ష్యం

అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ మే 1 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు జీవీఎంసీ 48వ వార్డులో 48వ వార్డు ఇంచార్గి నీలి రవి ఆధ్వర్యంలో బాపూజినగర్, రామకృష్ణ నగర్ కాలనీ, శ్రీనివాస నగర్, జై భారత్ నగర్, ఇందిరానగర్-5 వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో స్థానిక ప్రజలు ఆయనకు అడుగడుగునా హారతులు పట్టి స్వాగతించారు.ఈ సందర్భంగా గత ఐదు సంవత్సరాలలో ఈ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో విశాఖ ఉత్తర నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ముఖ్యంగా ఈ ప్రాంతంలో దశాబ్దాల కాలంగా పెండింగ్ లో ఉన్న అనేక పనులను పూర్తి చేయడం జరిగిందని ప్రజలకు సౌకర్యవంతమైన రోడ్లను మరియు నాణ్యమైన విద్యుత్తు మరియు 24/7 వాటర్ సప్లై తో పాటు అనేక సంక్షేమ కార్యక్ర

సాయం చేసే దాతలకు విన్నపం

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, మే 01, మేజర్ న్యూస్ : పుట్టుకతోనే మెదడువాపు సమస్యతో బాధపడుతున్న ఈ పాలబుగ్గల చిన్నారికి మంచి మనసున్న దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కోరారు.భీమిలి జోన్ 3వ వార్డు ఎగువపేట గ్రామానికి చెందిన మత్స్యకారుడు మట్టా ఎల్లాజీ, మట్టా ప్రవీణ దంపతులకు నాలుగు నెలలు వయసు ఉన్న నియాన్ అనే పేరుగల బాబు ఉన్నాడు. పుట్టుకతోనే బ్రెయిన్ సమస్యతో పుట్టడంతో విశాఖపట్నం రెయిన్ బో హాస్పిటల్ లో చూపించారు. బ్రెయిన్ లో నీరు పట్టిందని అర్జెంట్ గా ఆపరేషన్ చేయాలని, 4 నుండి 5 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని చెప్పడంతో తల్లిదండ్రుల ఆవేదనకు కొదవలేకుండా పోయిందని గంటా నూకరాజు అన్నారు. దయచేసి సహృద్భావంతో ఆలోచించే దాతలు ముందుకు వచ్చి ఈ చిన్నారి ప్రాణాలను కాపాడటంలో మీ వంతు సహాయ, సహకారాలు అందిస్తారని కోరుతున్నాను. సహాయం చేయాలనుకొనే దాతలు చిన్నారి మట్టా నియాన్ తల్లి అయినటువంటి మట్టా ప్రవీణ అలియాస్ పీరుపిల్లి ప్రవీణకి ఫోన్ పే ద్వారా గాని వారి బ్యాంక్ ఖాతాకు గాని సహాయం చేయగలరు. ఫోన్ పే నెంబర్ : 7993132039 లేదా స్టేట్ బ్యాంక్ ఖాతా నెంబర్ 32793965355 కి పంపించి ఆదుకోవాలని మనవి. మీకు ఏమైనా సందేహాలు ఉంటే నాయొక్క ఫోన్ నెంబర్ కి సంప్రదించవలసినదిగా గంటా నూకరాజు దాతలకు విజ్ఞప్తి చేసారు. గంటా నూకరాజు ఫోన్ పే, ఫోన్ నెంబర్ : 9849618616

వైసీపీ విజయానికి కృషి చెయ్యండి

రానున్నా 12 రోజులు కీలకం...

పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్...

మర్రిపాలెం, మే 1 మేజర్ న్యూస్: ఈ నెల 13 న జరగనున్న ఎన్నికలకు వైసీపీ క్యాడర్ అంతా సిద్ధంగా ఉండాలని, వైసీపీ విజయానికి పరీక్ష సమయమని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో పటిష్ట ప్రణాళికతో పనిచేస్తే మంచి ఫలితాలు లభిస్తాయని తెలిపారు. పశ్చిమ లో జెండా పాతెద్దామని పిలుపునిచ్చారు. కరాసలో గల శ్రీ దుర్గా వేమన భవనంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, వార్డు అధ్యక్షులు జియ్యాని మారుతి ఆధ్వర్యంలో 52వ వార్డు క్యాడర్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలకు కేవలం 12 రోజులు మాత్రమే ఉందని, ప్రతి నిమిషం విలువైనదని గ్రహించి, ప్రణాళిక బద్ధంగా పని చెయ్యాలని సూచించారు. 2024 ఎన్నికలకు సంబంధించి మేనిఫెస్టో అంశాలను ప్రజలకు తెలియజేస్తూ, వారి ఓటు వైసీపీ కి వేసేవిదంగా చూడాలని కోరారు. 2019 ఎన్నికల్లో మేనిఫెస్టో లో ప్రజలకిచ్చిన మాట ప్రకారం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన విషయాన్ని గుర్తు చెయ్యాలని సూచించారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు పట్టుదల సడ లకుండా పనిచెయ్యాలని, కష్టపడే వారందరిని పార్టీ గుర్తిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్.ఎ రెహమాన్, సహ పరిశీలకులు పేడాడ రమణికుమారి, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆల్ఫా కృష్ణ ,రాష్ట్ర, పార్లమెంట్, సిటీ నాయకులు, బిసి కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, బూత్ కన్వీనర్లు, సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఘనంగా మేడే పతాకావిష్కరణలు

అచ్యుతాపురం మే 1 మేజర్ న్యూస్..సిఐటియు అచ్చుతాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో అచ్చుతాపురం ఆటో, ముఠా, బిల్డింగ్ ,ఎస్సీ జడ్ పరిధిలో గల మైతాన్ ,అభిజిత్, పూడి, పైల్వానపురం, దొరైపాలెం, దిబ్బపాలెం, గురజా పాలెం, లాలంకోడూరు ,పైలవానిపురం, దోసూరు, తిమ్మరాజుపేట వద్ద మేడే జెండా ఆవిష్కరణలు జరిగాయి .అచ్చుతాపురం మండల కేంద్రంలో శ్రీ యువశక్తి ఆటో స్టాండ్ సిఐటియూ అనుబంధం మజ్జిగ పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి అచ్చుతాపురం సిఐ శ్రీ బుచ్చిరాజు ప్రారంభించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినం సాధించుకున్న రోజు మే డే అని మే డే స్ఫూర్తితో కార్మికులకు కనీస వేతనాలు, కార్మిక చట్టాలు అమలుకై పోరాడాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను మార్పులు తెచ్చి యజమానులకు చుట్టాలుగా మార్చి కార్మికులు మరింత బానిసలుగా మార్చుతున్నారని బ్రాండిక్స్, ఫార్మా, ఎస్సీ జెడ్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు అతి తక్కువ వేతనాలతో వేట్టి చాకిరి కి గురవుతూ 12 గంటలు పని చేస్తున్నారని ఇటువంటి విధానాలపై భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం మండల కన్వీనర్ కె. సోమనాయుడు, సీనియర్ నాయకులు కర్రి .అప్పారావు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రాజన్న సత్తిబాబు, లాలం నర్సింగరావు ,ఆటో యూనియన్ నాయకులు డి. సన్నిబాబు ,తట్ట. రాజు, చండి, ముఠా నాయకులు సత్యనారాయణ, నానాజీ, భవన్ నిర్మాణ కార్మిక సంఘం అచ్యుతాపురం మండల అధ్యక్షులు రాజాన అప్పలనాయుడు ,,రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటి కుళాయి మరమ్మతు.

పాయకరావుపేట మే 1 మేజర్ న్యూస్:కుళాయిలో త్రాగునీటికి బదులు మురికి నీరు అనే కథనం నేటి దినపత్రిక సూర్య లో ప్రచురించబడింది. దీని పై స్పందించిన పంచాయతీ అధికారులు బృందావనం ప్రాంతంలో త్రాగునీటి కుళాయిను పరిశీలించి మరమ్మత్తులు చేసి సురక్షితమైన త్రాగునీరు సరఫరా అయ్యేలా చేశారు.దీంతో ఆ ప్రాంతవాసులు పంచాయతీ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా మేడే.

దుంబ్రిగుడ మే 1 మేజర్ న్యూస్:- మేడే వేడుకలను మండలంలోని అరకు వారసంతలో స్థానిక సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా. సిఐటియు నాయకుడు టి సూర్యనారాయణ కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్మికుల సంఘం మండల అధ్యక్ష ,కార్యదర్శులు కే కొండమ్మ, కే సత్యవతి, పవిత్ర, కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా మే డే పతాకావిష్కరణలు

పాడేరు, మే 01,మేజర్ న్యూస్: సిఐటియు పాడేరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిసిసి వర్కర్స్, ముఠా, పంచాయతీకార్మికులు,కాఫీ కార్మికులు, అంగన్వాడీ,హాస్పిటల్ వర్కర్స్ ఆధ్వర్యంలోమేడే పతాకావిష్కరణ ఘనంగా జరిగింది. కళాసి వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు దేవుడు బాబు జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ... పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినం సాధించుకున్న రోజు మే డే అని మే డే స్ఫూర్తితో కార్మికులకు కనీస వేతనాలు, కార్మిక చట్టాలు అమలుకై పోరాడాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను మార్పులు తెచ్చి యజమానులకు చుట్టాలుగా మార్చి కార్మికులు మరింత బానిసలుగా మార్చుతున్నారని బ్రాండిక్స్, ఫార్మా, ఎస్సీ జెడ్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు అతి తక్కువ వేతనాలతో వేట్టి చాకిరి కి గురవుతూ 12 గంటలు పని చేస్తున్నారని ఇటువంటి విధానాలపై భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాడేరు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్. సుందర్రావు, సిఐటియు నాయకులు గౌరీ నాయుడు,దేముడు,అప్పారావు, అర్జున్, బొజ్జన్న, రాజు, సూరిబాబు ,ముత్యాలమ్మ,పుణ్యవతి,అంగన్వాడీ కార్యకర్తలు, అంబికా,కుమారి,కార్మికులు , తదితరులు పాల్గొన్నారుఎంల

విశాఖలో రాజధానితోనే ఉత్తరాంధ్ర సర్వతోముఖాభివృద్ధి

- వైసిపి విశాఖ ఎం పీ అభ్యర్థి బొత్స ఝాన్సీ

విశాఖ పట్నం: విశాఖ లో పరిపాలన రాజధాని వస్తున్నందున ఉత్తరాంధ్ర సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందిఅని వైసిపి విశాఖ ఎం పి అభ్యర్థి బొత్స ఝాన్సీ పేర్కొన్నారు. నగరంలోని సుబ్బ లక్ష్మి నగర్ లో గల సుబ్బలక్ష్మి కళ్యాణ మండపం లో బుధవారం జీ వీ ఎం సీ వర్కర్స్ - లేబర్ యూనియన్ (వై ఎస్ ఆర్ టి యు సి అనుబంధం) గౌరవాధ్యక్షుడు ఎం.ఆనంద రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. 135 ఏళ్ల క్రితం 8 గంటలు పని దినం కోసం పోరాటం చేశారు అని గుర్తు చేశారు. గత టీడీపీ హయాంలో ఔట్ సోర్సింగ్ విధానం ఉద్యోగులకు తక్కువ వేతనాలు ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం మళ్ళీ వస్తె ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కు 25 వేలు ఇస్తారు అని తెలిపారు. కార్మికుల పిల్లలకు కూడా నవ రత్నాలు, ఆరోగ్య శ్రీ వర్తింపు వైసిపి మేని ఫెస్టి లో పొందుపర్చారు అని తెలిపారు. విద్యార్థులకు విద్య, వసతి దీవెన ద్వారా ఉన్నత విద్య అందుతోంది. ఉత్తరాంధ్ర వెనుక బాటు నుంచి అధిగ మించి అభివృద్ధి కోసం వైసిపి నీ మళ్ళీ గెలిపించాలని కోరారు. పార్లమెంట్ లో ఉత్తరాంధ్ర సమస్యలు పరిష్కారం కోసం కృషి చేశాను అని గుర్తు చేశారు. కార్మికులే పరిశ్రమలకు పట్టుగొమ్మలు అని అభివర్ణించారు. విశాఖలో పరిపాలన రాజధాని వస్తున్నందున ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుంది అన్నారు. రాష్ట్రంలో ఐటీ రంగం విశేష అభివృద్ధి చెందింది. విశాఖ లో మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం కానుంది. రూ. 200 కోట్లతో ఐటీ టవర్స్ నిర్మాణం చేపట్టారు. రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు, ఫిషింగ్ హార్బర్ లు, ఇనార్బిట్ మాల్ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. విశాఖ పోర్టు దేశంలోనే రెండో స్థానంలో ఉంది. బెంగలూరు, హైదరాబాద్ తరహాలో విశాఖ అభివృద్ధి చెందుతుంది. వైఎస్ఆర్ హయాంలో విశాఖలో హెల్త్ సిటీ ఏర్పాటు చేశారు. వైసిపి ప్రభుత్వం హయాంలో విద్య, వైద్య రంగాలు బాగా అభివృద్ధి సాధించాయి. వాలంటరీ వ్యవస్థ విజయ వంతంగా పని చేస్తుంది. ప్రతి పక్షాలు వాలంటీర్లు ద్వారా పింఛన్లు ఇవ్వకుండా అడ్డుకున్నాయి. వచ్చే ఎన్నికల్లో కూటమి పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపు ఇచ్చారు. ఏడు నియోజక వర్గంల లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి లను గెలిపించాలని కోరారు. వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు మాట్లాడుతూ, వైసిపి విశాఖ ఎం పీ అభ్యర్థి బొత్స ఝాన్సీ నీ అఖండ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ప్రజలకు నవరత్నాలు అమలు చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిన ఘనత సీ ఏం జగన్ దే అన్నారు. వైసిపి గెలుపు తోనే నవరత్నాలు కొనసాగుతాయి. యూనియన్ గౌరవాధ్యక్షుడుఆనందరావు మాట్లాడుతూ, కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో పారిశ్రామిక విశాఖ మరింత అభివృద్ధి చెందాలి అంటే స్థానికురాలు అయిన బొత్స ఝాన్సీ నీ ఎం పీ గా గెలిపించాలని కోరారు. గాజువాకలో పుట్టిన ఝాన్సి ఏ యు లో చదువుకున్నారు అన్నారు. జెడ్ పీ చైర్ పర్సన్ గా, రెండు సార్లు ఎం పీ గా పనిచేసిన అనుభవం ఉంది. వైఎస్ఆర్ హయాంలో కార్మికులకు మేలు. సచివాలయం వ్యవస్థ ద్వారా ఉపాధి పెరిగింది. రాష్ట్రంలో మళ్ళీ వైసిపి అధికారంలోకి వస్తుంది అన్నారు. వైసిపి గెలుపు తో రాష్ట్రం నంబర్ వన్ గా నిలుస్తుంది. వైసిపి, హయంలోనే కార్మికుల వేతనాలు పెరిగాయి అని గుర్తు చేశారు.

ఘనంగా కంచర్ల యశ్వంత్ వర్ధంతి

ప్రతి ఒక్క వ్యక్తిలోని నా కుమారుడిని చూసుకుంటున్నా కంచర్ల అచ్యుతరావు

ఆరిలోవ ఏప్రిల్ మే 1, మేజర్న్యూస్:ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ అధినేత, నిర్మాత, తూర్పు నియోజకవర్గ ఆరిలోవ ప్రాంత అభిమాన నాయకుడు కంచర్ల అచ్యుతరావు తనయుడు కీర్తిశేషులు కంచర్ల యశ్వంత్ 7వ వర్ధంతిని పురస్కరించుకొని ఆరిలోవలోని అచ్యుతరావు కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ఆరిలోవ ప్రాంతంలో స్థానికంగా నివసిస్తున్న1000 నిరుపేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులను వితరణగా అచ్యుతరావు కుటుంబ సభ్యులు అందించారు. సుమారు 3000 మందికి కంచర్ల తనదైన శైలిలో ఏర్పాటుచేసిన రీతిలో విందు భోజనం అందజేశారు. కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ, ఆరులో ప్రాంతంలోనే హెల్త్ సిటీ ఉండడం ఒక అదృష్టంగా భావిస్తూ, కానీ ఇక్కడ నివసించే స్థానిక ప్రజలకు ఆ వైద్యం అందుబాటులో లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ ప్రాంతంలో నివసించే వారందరికీ 50 శాతం సబ్సిడీతో వైద్యం అందించే విధంగా కార్పొరేట్ ఆసుపత్రి యాజమాన్యాలతో మాట్లాడి ఇక్కడ వారికి వైద్యం అందుబాటులోకి వచ్చే విధంగా చేయడమే తమ ధ్యేయమన్నారు. తాను ఎప్పుడూ తన చుట్టూ ఉన్న వారికి ఏదో విధంగా సహాయం చేయాలని ప్రతిక్షణం తపిస్తానని, అందుకు ఆ దేవుడు తనకు ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞత తెలియజేశారు. అదేవిధంగా తను రాజకీయాలలోకి వచ్చి ఇంకా ఎక్కువగా ప్రజలకు సేవ చేయాలన్నదే తన ఉద్దేశం అని తెలియజేశారు. కంచర్ల వంశోద్ధారకుడు యువ హీరో ఉపేంద్ర మాట్లాడుతూ, తన తండ్రి చేస్తున్న సేవా కార్యక్రమాలలో తను భాగస్వామి కావడం సంతోషం అన్నారు. ఈ వేడుకలకు మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, సినీ దర్శకుడు యాద్ కుమార్, ట్రస్ట్ ఇంచార్జ్ సుధీర్, సకల కళాకారుల సంఘం అధ్యక్షులు జనార్ధన్, పారుపిల్లి రామారావు, విష్ణు స్కూల్ కరస్పాండెంట్, కళాకారుల సంఘం నాయకులు, రమణ చిన్న గొలగాని శ్రీను,పలువురు ప్రముఖులు, అశేషంగా అచ్యుతరావు అభిమానులు, ఉపకార్ ట్రస్ట్ సభ్యులు స్థానిక ప్రజలు హాజరయ్యారు.

కాపుల మద్దతు వైసీపీకే : కాపు జేఏసి నాయకులు

గాజువాక, మే 1, మేజర్ న్యూస్:గాజువాక నియోజకవర్గం లో కాపుల మద్దతు వైసీపీకే అని కాపునాడు జిల్లా అధ్యక్షుడు తోటరాజీవ్ అన్నారు. గాజువాక లోని జరిగిన విలేకరుల సమావేశంలో కాపు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో 18 శాతం టిక్కెట్లు కేటాయించిన వైసీపీకే మా మద్దతు అని తెలిపారు. 31 అసెంబ్లీ, 5 పార్లమెంట్ స్థానాలు ఇచ్చి సామాజిక న్యాయం పాటించారనీ ఎన్డీఏ కూటమి కేవలం 11.5 శాతం టికెట్లు ఇచ్చి కాపులకు ద్రోహం చేసారు తెలుగుదేశం పార్టీ కేవలం 7.5 శాతం సీట్లు మాత్రమే ఇచ్చి మరోసారి అన్యాయం చేసిందన్నారు.ఇటీవలె విశాఖపట్నంలో కాపు రాష్ట్ర జేఏసీ సమావేశం నిర్వహించి ఆ సమావేశంలో కాపు అభ్యర్థులకు 2024 చట్టసభల ఎన్నికల్లో ఎక్కువ శాతం సీట్లు కేటాయించిన పార్టీలకు మా మద్దతు తెలుపుతామని ప్రకటించడం జరిగిందన్నారు. ఎన్నికలకు 31 అసెంబ్లీ స్థానాలు మరియు 5 పార్లమెంట్ స్థానాలు కేటాయించి అన్ని పార్టీల కన్నా అత్యధికంగా 18శాతం సీట్లు కేటాయించిన వైఎస్ఆర్సిపి పార్టీ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి కాపు సంఘాలన్నీ కలిపి మద్దతు తెలపడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే కాపుల సామాజిక వర్గానికి చెందిన గాజువాక నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్ నాథ్ కు కాపుల మద్దతు సంపూర్ణంగా ఉంటుందన్నారు.టీడీపీ-జనసేన బీజేపీ కూటమిలో గమనించినట్లయితే కేవలం 11.5 శాతం మాత్రమే కాపులకు సీట్లు కేటాయించడం జరిగిందినీ మరి తెలుగుదేశం పార్టీ కేటాయించిన సీట్లు చూస్తే కేవలం 7.5% మాత్రమే కేటాయించడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు కాపులకి, బీసీలకి, అణగారిన వర్గాలు అందరికీ కూడా తీరని అన్యాయం, ద్రోహం చేస్తూ కక్ష సాధింపు %జూ% చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.చంద్రబాబు నాయుడు కేవలం జనసేన పార్టీని మాత్రమే భూస్థాపితం చేయట్లేదనీ యావత్తు కాపు, బిసి, అణగారిన, బడుగు బలహీన వర్గాలను భూస్థాపితం చేసే దిశగా అడుగులు వేస్తున్నారన్నారు.చంద్రబాబు నాయుడు అవినీతి కార్యక్రమాల వలన ఆయన్ని అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టినప్పుడు యావత్తు టిడిపి నాయకులు ,యావత్తు క్యాడర్ మౌనంగా నిలిచిపోయిన వేళ పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు తో భేటీ అయ్యి భరోసా ఇవ్వడం వలన టిడిపి పార్టీని మళ్లీ బ్రతికిందన్నారు . పవన్ కళ్యాణ్ పొత్తు ప్రకటించడంతో మళ్లీ పార్టీ లో జీవం పోశారనీ కానీ దానికి బదులుగా టిడిపి పార్టీ, దాని అధినాయకుడు చంద్రబాబు నాయుడు ఆయన కుట్ర రాజకీయంతో జనసేన పార్టీకి 24 సీట్లు కేటాయించి జనసన పార్టీని, పార్టీ నాయకులను వారి శ్రేయోభిలాషుల్ని ఎంతో అవమానపరిచి నిరుత్సాహపరిచారన్నారు.గాజువాకలో గుడివాడ గురునాథరావు అంటే ఒక బ్రాండ్ అని ఆయన 1989 ,1994 కేవలం ఒక పర్యాయంలోనే గాజువాక కి ఎంతో అభివృద్ధి చేసిన వ్యక్తి అని గుర్తు చేశారు. గాజువాక నియోజకవర్గం లో ఆయన సమయంలోనే ప్రభుత్వరంగ సంస్థలు, సబ్ స్టేషన్లు, ప్రైమరీ హెల్త్ సెంటర్స్ మరెన్నో కార్యాలయాలు నిర్మించడం జరిగిందన్నారు. అవి కాకుండా ఆనాడు సెట్లర్స్ కు ఆయన వసతులు కల్పించి విద్యా వైద్య సదుపాయాలు కల్పించి వారు అన్ని, సామాజిక వర్గాలకు సామాజిక భవనాలు నిర్మించారన్నారు. ఇప్పుడు ఆయన తనయుడైన గుడివాడ అమర్నాథ్ ఆయన చేసిన అభివృద్ధిని సంక్షేమాన్ని ఇంకా మెరుగ్గా ముందుకు తీసుకెళ్తారని పూర్తి నమ్మకంతో ఆయనకి కాపు, బీసీ, అణగారిన బడుగు బలహీన వర్గాలు మద్దతు తెలుపుతున్నాయన్నారు. కాపు నాయకుల మద్దతు ఎంపీగా పోటీ చేసిన బొత్స ఝాన్సీ లక్ష్మి కీ, గాజువాక నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ కేనని వారి ఇరువురిని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కాపు సంఘం నాయకులు అందరం ఒకే తాటిపైకి వచ్చి భారీ మెజారిటీ వచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు తమ్మి నాయుడు, పుల్లయ్య నాయుడు, ఉంగరాల శ్రీను, ఈటీ రంగారావు, వైసీపీ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు కోసిరెడ్డి గణేష్, కంఠం రెడ్డి మనోజ్ కుమార్, ఏడిదా భార్గవ్, ఏఎస్ఆర్ తదితరులు పాల్గొన్నారు

అనకాపల్లిలో ఘనంగా మేడే దినోత్సవాలు.

అనకాపల్లి, మే 1, మేజర్ న్యూస్: ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లాలో పలుచోట్ల అరుణ పతాకలు ఎగరవేసి ఘనంగా నిర్వహించారు.కొత్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో ఎఐటియుసి జెండాను జిల్లా గౌరవ అధ్యక్షులు వై.ఎన్. భద్రం ఎగరవేశారు. కార్మికులు నేస్తాలు, లక్ష్మీరత్నం, మంగమ్మ గణేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు. సిటీ పబ్లిక్ స్కూల్ ఆటో స్టాండ్ వద్ద జెండాను తాకాసి వెంకటేశ్వరరావు, కోరుబిల్లి శంకర్రావులు ఎగరవేశారు. సైదులు, రాంబాబు, గంగాధర్ పాల్గొన్నారు. మామిడి పాలెంలో మామిడిపాలెంలో సిపిఐ జెండాని మండల కార్యదర్శి చెల్లూరు నాగరాజు ఎగరవేసి మే డే విశేషాలు వివరించారు. మామిడిపాలెం ఆధ్వర్యంలోభవన నిర్మాణ కార్మిక సంఘం మరిడితల్లి గుడి వద్ద సంగం అధ్యక్షులు మహాలక్ష్మి నాయుడు మేడే జెండా ఎగరేశారు. కాశప్పారావు, అరిగా అప్పలకొండ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. అనకాపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే జెండాను బిక్కు బాబు, వై ఎన్ భద్రం ఎగరవేశారు. యూనియన్ అధ్యక్షులు జివి రమణ అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. సిపిఐ కార్యాలయం వద్ద పార్టీ జిల్లా సెక్రెటరీ బాలేపల్లి వెంకటరమణ మే డే పథకాన్ని ఆవిష్కరించి మేడే విశేషాలను వివరించారు. అనంతరం మజ్జిగ చలివేంద్రంను ఏఐటియుసి అధ్యక్షులు పెంటకోట సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రజాన దొరబాబు ప్రారంభించారు.

అరకు వ్యాలీ నియోజకవర్గంనకు ర్యాండ్ మైజేషన్ చేసి

398 ఈవిఎంల కేటాయింపు

పాడేరు,మే 01,మేజర్ న్యూస్:ఈ నెల 29న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తికావడంతో అరకు నియోజకవర్గ బరిలో 17 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరమని ఎన్నికల అధికారులు అంచనా వేశారు. ఇటివల మొదటి ర్యాండమైజేషన్ కార్యక్రమంలో ప్రతి పోలింగ్ స్టేషనుకు ఒక బ్యాలెట్ యూనిట్ అవసరమని తొలుత భావించినప్పటికీ ప్రస్తుతము రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరమని ఎన్నికల అధికారులు నిర్ణయించారు. ఈ నేపద్యంలో అదనంగా కావలసిన బ్యాలెట్ యూనిట్లను భుధవారం డిగ్రీ కళాశాలలోని ఈవిఎంల స్ట్రాంగ్ రూమ్ లో జిల్లా కలెక్టర్ ఎం. విజయ్ సునీత పర్యవేక్షణలో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధుల సమక్షంలో సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి చేసి 398 యూనిట్లను అరకు లో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ కు తరలిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరుతో పాటు డి ఆర్ ఓ బి.పద్మావతి, ఈవిఎంల నోడల్ అధికారి గణేష్ కుమార్, అరకు నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలు సేకరించే వ్యక్తి హత్య

దుంబ్రిగుడ మే 1 మేజర్ న్యూస్:-మండల కేంద్రం దుంబ్రిగుడలోని పెట్రోల్ బంకు సమీపంలో ఓ వ్యక్తి బుధవారం హత్యకు గురయ్యారు. స్థానికుల సమాచారం మేరకు అరకు శీల రుద్రశేఖర్, ఎస్సై సంతోష్ కుమార్ సంఘటన స్థలంలో చేరుకుని పరిశీలించారు. మృతుడు శృంగవరపుకోట మండలం రాజీపేట గ్రామానికి చెందిన బత్తిన శివ శ్రీనివాస్ గా గుర్తుంచారు. మృతుడు ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరిస్తుంటారని అన్నారు. మృతదేహాన్ని అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. హత్య గల కారణాలపై పూర్తిస్థాయిలో విచారణ చేసి నిందితులను పట్టుకుంటామని సీఐ రుద్రశేఖర్ తెలిపారు.

కార్మికుల చట్టాలను కాపాడుకోవాలి

ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి దొరబాబు

అనకాపల్లి, మే 1, మేజర్ న్యూస్: ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దొరబాబు మాట్లాడుతూ వెట్టి చాకిరి వ్యతిరేకంగా, 8గంటలకు పనిదినాలు కోసం చికాగో జరిగిన పోరాటమే మే డే దినోత్సవం అన్నారు. మే డే సందర్భంగా ఏఐటీయూసీ పతాకను జిల్లా అధ్యక్షుడు పేంటకోట సత్యనారాయణ అవస్కారణ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ నేడు మోడీ, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాలు కార్మికులను బానిసలుగా మార్చే కార్పొరేట్లు కు తొత్తులుగా మారిపోయారని విమర్శించారు. కార్మికుల పోరాడిన సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్స్ గా మార్చి కార్మికుల ద్రోహులుగా మారిపోయారని దొరబాబు విమర్శించారు. కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాల బలోపేతం చేస్తామని తెలిపారు. మే డే సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్

17వ సూర్య శ్రీకాకుళం

వైసిపి పార్టీకి గుడ్ బై చెప్పిన కార్యకర్తలు

దేశంపార్టీ తీర్థం పుచ్చుకున్న కార్యకర్తలు

పలాస/మందస, మే 1, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చినబడం కు చెందిన పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అభిమానులు వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలాస నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష. నెయ్యిల మోహనరావు,కమ్మినేని జగదీశ్ ,శాసనపురి శ్యామ్, నౌగాపు విశ్వనాథం, కాస సాయి, కూర్మాపు అరుణ, పి యుగంధర్, జన్ని రాజేష్, కూర్మాపు లోకనాధం, సిడి మోహన రావు, యలమ లోకనాధం, కొండల కేశవరావు, కొండల లోకేష్, కొత్తపల్లి వెంకటరమణ, కూర్మాపు సూర్యనారాయణ,గోవిందు, సిగలపల్లి మోహనరావు, గున్న రమణ, సింహాచలం, సోపేటి రవి,కుర్మాపు సాగర్, కుర్మాపు చంద్రయ్య, కుర్మాపు నారాయణ,కోరాడ రమేష్ తదితరులు పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు బడ్డ నాగరాజు, సప్ప నవిన్ తదితరులు పాల్గొన్నారు.

పలాసలో వైసిపి ఇంటింటి ఎన్నికల ప్రచారం

పలాస/మందస, మే 1, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం కాశీబుగ్గ మున్సిపాలిటీ 20వ వార్డు పరిధిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి డాక్టర్ సీదిరి సతీమణి శ్రీమతి శ్రీదేవి. రాణమ్మలకు ఘన స్వాగతం పలికిన 20వ వార్డు ప్రజలు.. శ్రీదేవమ్మకి జన నీరాజనం పలికిన వార్డు ప్రజలు.. డాక్టర్ సీదిరి సతీమణి శ్రీమతి శ్రీదేవి వెంట నడిచి జై కొట్టిన ప్రజలు.. ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా సాగిన ఎన్నికల ప్రచారం.. ఐదు సంవత్సరాలు ఈ వార్డుకు చేసిన అభివృద్ధి చూసి రాజన్న కి ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటూ ప్రచారం దూసుకుపోతున్న పలాస నియోజక ఎమ్మెల్యే అభ్యర్థి సీదిరి అప్పలరాజు (మంత్రివర్యులు) సతీమణి శ్రీమతి శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని సంక్షేమ పథకాలు నియోజవర్గం అభివృద్ధి జరగాలంటే అది ఒక్క వైసీపీ ప్రభుత్వానికి సాధ్యం పడుతుందని అన్నారు కావున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని మహిళా సంఘాలకు మరియు వాటర్ ని కోరారు ఎన్నికలు ప్రచారం కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

యం.పి సమక్షంలో తెలుగుదేశంలో చేరిక

కొత్తూరు, మే 1, మేజర్‌న్యూస్: పాతపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ పదవికి రాజీనామా చేసి నట్లు చుక్కా రాంబాబు తెలియ జేశారు. రాజీనామా పత్రాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైషర్మిలా రెడ్డికిపంపినట్లు ఆయన వెల్లడించారు. నియోజక వర్గం లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే ఉద్దేశ్యం తో పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్నాయుడు,జిల్లా పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణ సమక్షంలో దేశంలో చేరినట్లు తెలిపారు. అభ్యర్థి గెలుపునకు ప్రతీ ఓటు అవసరమే నని అందువల్ల కాంగ్రెస్ పడిన ఓట్లు దేశంకు బదిలీ కావాలనే ఉద్దేశ్యం తో కాంగ్రెస్ కు రాజీనామా చేసినట్లు వెల్లడించారు.

త్రాగునీటి మెయిన్ పైప్ లైన్ మరమ్మతు పనులు

నరసన్నపేట, మే 1, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణానికి త్రాగునీరు అందించే మెయిన్ పైప్ లైన్ దేవాది (నూర్తి ఇండేన్ గ్యాస్)వద్ద లీక్ అవుతుందన్న సమాచారాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న నరసన్నపేట మేజర్ పంచాయితీ సర్పంచ్ బురల్లి శంకర్, పంచాయితీ కార్యనిర్వహణాధికారి సవర చిన్నారావు తో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించి గ్రామపంచాయతీ సిబ్బందితో మెయిన్ పైప్ లైన్‌కు మరమ్మత్తులు నిర్వహింప చేశారు. కాబట్టి నరసన్నపేట పట్టణానికి కొన్ని కొన్ని ప్రాంతాలకు మంచినీటి సప్లై లో కొంత ఇబ్బంది కలుగుతుందని గురువారం నాటికి పూర్తిస్థాయిలో సరఫరాను పునరుద్ధరిస్తామని సర్పంచ్ తెలియజేశారు.

సైకిల్ స్పీడ్‌కి.. ఫ్యాన్ భేజారు

వైసీపీ నుండి టీపీడీలోకి వలసలు

పలాస, మే 1, మేజర్‌న్యూస్: బహాడపల్లి లో టిడిపి ఇంటిటి సూపర్ సిక్స్ ప్రచారం గౌతుశిరిష నిర్వహించారు. ఈ సందర్భంగా మందస మండలం బహాడపల్లి లో వైసిపి కిలక నేతలు సాలినఉమాపతి టీడీపీ సిదాంతాలు పాలనా నచ్చి టీడీపీలో గౌతు శిరీష మేడం సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు మీరు కోరుకున్న బహడపల్లి మార్పు కోసం టీడీపీ నాయకులు కార్యాకర్తలు ఎల్లవేళలు మీకు అండగా ఉంటాము అని మాట ఇస్తూ టీడీపీ లో కి సగర్వంగా చేరారు.

ఐదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి ఏది?

-స్టేడియం,ఆమదాలవలస రోడ్డుమీ పాలనకు నిదర్శనం

: ఉమ్మడికూటమి అభ్యర్థి గొండు శంకర్

శ్రీకాకుళం, మే 1, మేజర్‌న్యూస్: కోడిరామ్మూర్తి స్టేడియం నిర్మాణాన్ని ఎందుకు పూర్తి చేయలేకపోయారో ధర్మాన సమాధానం చెప్పాలని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ అన్నారు. నగరంలోని కోడి రామ్మూర్తి స్టేడియంను బుధవారం ఆయన సందర్శించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో వాకర్స్ క్లబ్ సభ్యులతో ముఖాముఖీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఎంతో మంది జాతీయస్థాయి క్రీడాకారులను అందించిన స్టేడియం శిదిలావస్థకు చేరుకోవడంతో నాటి టీడీపీ ప్రభుత్వం పునర్నిర్మాణానికి పూనుకుందన్నారు. అప్పటి ప్రతిపక్ష నేతగా వున్న ధర్మాన ఎన్నికల ముందు పనుల జాప్యం పై నగరంలో ర్యాలీ నిర్వహించి టీడీపీ ప్రభుత్వంపై ఆరోపణలు చేసిన విషయాన్ని గుర్తు చేసారు. నిజంగా ధర్మానకు స్టేడియంపై చిత్తశుద్ధి ఉంటే అయిదేళ్లలో ఎందుకు పూర్తిచేయలేదో చెప్పాలని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన ఇటు స్టేడియం, అటు ఆమదాలవలస రోడ్ నిర్మాణం పూర్తి చేయలేని అసమర్థ నాయకులు ఏడాదిలో పూర్తి చేస్తామని ప్రజలను నమ్మబలుకుతున్నారని ఆరోపించారు. రివర్స్ టెండర్ల పేరిట రాష్ట్రాన్ని 20ఏళ్ళు వెనక్కు నెట్టేసారని మండిపడ్డారు. ఇప్పటికే అప్పుల ఊబిలో రాష్ట్రం చిక్కుకుపోయిందని, పేదలు మరింత పేదలుగా మారిపోయారని ఇటువంటి పరిస్థితుల్లో మరోమారు వైకాపా నేతల ప్రలోబాలకు గురైతే రాష్ట్రం కనుమరుగు అవుతుందని, ప్రజల బతుకులు మరింత దుర్భరంగా మారుతాయని చెప్పారు. మళ్ళీ బాబును ముఖ్యమంత్రిని చేసుకోవడం ద్వారానే రాష్ట్రాన్ని బతికించుకుని అభివృద్ధి చేసుకోగలమని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే స్టేడియం పూర్తి చేసి క్రీడాకారులకు ప్రోత్సాహం ఇస్తామన్నారు. అదేవిధంగా ఆమదాలవలస రోడ్డును పూర్తి చేస్తామని, నగరంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎంపీగా రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఉమ్మడికూటమి మేనిఫెస్టో అమోఘం

శ్రీకాకుళం, మే 1, మేజర్‌న్యూస్: అభివృద్ధి, సంక్షమం, సామాజిక న్యాయకోసం సూపర్ సిక్స్ హామీలతో పాటు అన్ని రంగాల్లో తిరోగమనంలో వున్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ఉమ్మడి మేనిఫెస్టో ఎంతగానో దోహదపడుతుందని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ పేర్కొన్నారు. ఉమ్మడి మేనిఫెస్టో పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శ్రీకాకుళం నగరంలోని కెల్ల వీధిలో స్థానికులతో కలసి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలభిషేకం చేసారు. ఈ సందర్భంగా గొండు శంకర్ మాట్లాడుతూ, అయిదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి జగన్ 13వేల కోట్లు అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించారాని ఆరోపించారు. పెరిగిన ధరలు. పన్నులు అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై దాదాపు 8లక్షల భారం పడనుందన్నారు. ఇటువంటి పరిస్థితులను ఆదిగమించి, రాష్ట్రాన్ని గాడిలో పెట్టి, ఆదాయాన్ని సృష్టించి ప్రజలకు సంక్షేమాన్ని అందించడం కోసమే కూటమి ఏర్పాటు లక్ష్యమన్నారు. ఆ దిశగానే టీడీపీ, జనసేన. బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టో రూపాకల్పన జరిగిందన్నారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు జనసేన ప్రతిపాదించిన షణ్ముఖవ్యూహం రాష్ట్ర ప్రజల భవిష్యత్తును మారుస్తాయని చెప్పారు. అన్ని వర్గాలు, అన్ని రంగాలకు ప్రాధాన్యతను ఇస్తూ రూపొందించిన మేనిఫెస్టోకు ప్రజల నుంచి హర్షం వ్యక్తమౌతోందన్నారు. ప్రజా రాజధానిగా అమరావతి పునర్నిర్మాణంతో పాటు ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి తీసుకునే చర్యలను మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందన్నారు. ఉమ్మడి మేనిఫెస్టోతో సర్వతోముఖాభివృద్ధి సాధ్యమన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రమైక జీవన సౌందర్యమే మేడే పండుగ

- కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు

: బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య

నరసన్నపేట, మే 1, మేజర్‌న్యూస్: నరసన్నపేట జట్టు కళాశాల యునియన్, బిల్డింగ్ తాపీ మేస్త్రీల యూనియన్ , టూ వీలర్స్ యూనియన్ వేడుకల్లో పాల్గొన్న యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య.శ్రమయేవ జయతే... అన్నారు పెద్దలు... శ్రమించినవాడు ఎప్పుడూ జీవితంలో జయిస్తాడు అన్నది నిజం... శ్రమైక జీవనంలో ఉన్న సౌందర్యం.. ఆనందం.... మరెందులోనూ ఉండదని.... అందుకే శ్రమజీవులు అందరూ మేడే పండుగను పర్వదినంగా భావిస్తారని రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ నరసన్నపేట నియోజకవర్గం యువనాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పేర్కొన్నారు. బుధవారం మే డే సందర్భంగా నరసన్నపేట పట్టణంలోని జట్టు కళాశీల యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు... అలాగే బిల్డింగ్ తాపీ మేస్త్రి ల యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన మేడే వేడుకలకు అలాగే టూ వీలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకలకు ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మేము కార్మికులకు ఎప్పుడు.. ఎల్లప్పుడూ కూడా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్మికుల ఐక్యతే సంఘానికి బలమని... అది నరసన్నపేటలో మరింత బలోపేతంగా ఉండడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. మేడ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో కాసేపు వడ్డింపు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్ జెడ్పీటీసీ చింతు రామారావు పిఎసిఎస్ అధ్యక్షులు పోన్నాన దాలినాయుడు, వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు,పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, సుడా చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్త, మేజర్ పంచాయతీ సర్పంచ్ బురెల్ల శంకర్ పట్టణ పార్టీ అధ్యక్షులు పోట్నూరు సాయిప్రసాద్ తోపాటు వార్డు సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పలాసలో అగ్నికులక్షత్రియ ఆత్మీయ సమావేశం

పలాస/మందస, మే 1, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పరిధిలోని అగ్నికులక్షత్రియ ఆత్మీయ సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూటమి అభ్యర్థి గౌతు శిరీష హాజరైనారు. ఈ సందర్భంగా పలువురు కుల నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు పడ్డామని, ప్రతి వ్యాపారస్తుడు కీ ఆర్థికంగా ఇబ్బంది పెట్టారని, మరి కోందరి నాయకులు కార్యకర్తలను వేదిస్తూ అక్రమ కేసుల్లో ఇరికించి భయభ్రాంతులకు గురిచేశారని. గౌతు శిరీషమ్మను గెలిపించుకోవలసిన అవశ్యకత చాలా అవసరంమని అందుకోసం అందరం కష్టపడి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గౌతు శిరీష మాట్లాడుతూ టిడిపి జనసేన బిజేపి కూటమి తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తల పై దాడులు చేయడం, కేసులు పెట్టారే తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. రాష్ట్ర ప్రజల కోసం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన పవన్ కళ్యాణ్ నిరంతరం శ్రమిస్తున్నారని, వారికి అండగా నిలిచి టిడిపి, జనసేన, బిజేపి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పలాస నియోజకవర్గంలో మంత్రి అప్పలరాజు ప్రకృతి వనరులను దోచుకుంటున్నారని ఆరోపించారు. గ్రామాల్లో ఎన్డీఏ కూటమి నాయకులు అంతా ఒకే తాటి పైకి వచ్చి కలిసికట్టుగా పని చేస్తే మనదే విజయం తథ్యమన్నారు. గ్రామాల్లో ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. వైసీపీ నాయకులు చేసిన అరాచకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళి ఓటు మాత్రం సైకిల్ గుర్తు పై ఓటు వేసే విధంగా చూడాలన్నారు. రానున్న ఎన్నికల్లో తనకు ఎమ్మెల్యేగా, ఎంపీ రామ్మోహన్ నాయుడును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ససేవ్ పలాస సేఫ్ పలాస, ప్రతి చేతికి పని... ప్రతి చేనుకు నీరు , జీడి రైతులకు గిట్టుబాటు ధర, జీడి కార్మికులకు ఈ .యస్. ఐ. ఆసుపత్రి , జీడి వ్యాపారస్తులకు కాష్యు బోర్డు ఏర్పాటు, డిఫెన్స్ అకాడమీ, సీమెన్స్ ప్రభుత్వ నైపుణ్య శిక్షణ కేంద్రం, జీడీ, కొబ్బరి ఆధారిత పరిశ్రమలు నెలకొల్పి మహిళలకు ఆదాయవనరులుగా ఏర్పాటు చేయడం నా సంకల్పం అని తెలిపారు. మాజీ వసంత స్వామి, పుచ్చ ఈశ్వరరావు, సాంబమూర్తి, మోహనరావు బత్తిన, కుత్తుం లోకానాధం, రెయ్యి నాగార్జున, గర్తం తులసీరావు,తిమ్మల విజయ్ కుమార్, బత్తిని క్రిష్ణ, యలమంచి భాస్కర్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికీ కృషి చేస్తున్నాం

రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద రావు

శ్రీకాకుళం మే 1(మేజర్ న్యూస్): అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నాం అని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. స్థానిక టౌన్ హాల్లో మేడే వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రపంచ వ్యాప్తంగా కార్మిక దినం వేడుకగా జరుపుకుంటున్నాం. కార్మిక సోదరులకు మేడే శుభాకాంక్షలు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్మికులు,కర్షకులు,చిన్న,మధ్య తరగతి వర్గాల కోసం పని చేస్తున్న పార్టీ. పేద వర్గాలన్నీ ఇవాళ సంతోషంగా ఉంటున్నాయి అంటే అందుకు కారణం ఈ 5 ఏళ్ల ప్రభుత్వం. సంబంధిత వర్గాలను వివిధ పథకాల రూపంలో ఆదుకుంది. వర్గాలూ, కులాలూ, మతాలూ చూడకుండా నిష్పక్షపాతంగా అమలు చేస్తున్న ఏకైక పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. అన్ని వర్గాల శ్రేయస్సుతోనే సర్వతోముఖాభివృద్ధి అని నమ్మిన ఏకైక పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఇవాళ కార్మికుల ఉన్నతి కోసం, కర్షకుల బాగు కోసం తీసుకువచ్చిన పథకాలు వివిధ పాలన సంస్కరణలు క్షేత్ర స్థాయిలో సత్ఫలితాలు ఇస్తున్నాయి. వీటిని అన్ని వర్గాలూ ఆదరిస్తున్నాయి. కనుక కార్మిక,కర్షక వర్గాలను కలుపుకుని పార్టీ విజయానికి కార్యకర్తలంతా కృషి చేయాలి..అని పిలుపు ఇస్తున్నాను అని మంత్రి ధర్మాన పేర్కొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలకు

వ్యతిరేకంగా పోరాడాలి

పలాస, మే 1, మేజర్‌న్యూస్: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, ప్రజా వ్యతిరేక, మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రతీ ఒక్కరూ పోరాడాలని సిపిఐ రాష్ట్ర నాయకులు చాపర సుందర్ లాల్ పిలుపునిచ్చారు.బుధవారం మందస గ్రామంలోని కార్మికుల సమావేశ భవనం ఆవరణలో సిపిఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.మోడీ ప్రభుత్వం కార్పొరేట్లు, పెట్టుబడి దారులకు ఊడిగం చేస్తూ సామాన్యుల నడ్డి విరిచే విధంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లండ వెంకటరావు, కార్మిక సంఘాల కన్వీనర్ వివి రమణమూర్తి లు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం పరిరక్షణకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు బి సాంబమూర్తి, ఎస్ బాలరాజు, మల్లేశ్వరరావు, బి మురళి, ఎం తిరుపతి, లక్ష్మణరా వు, అల్లాడ సాయి కృష్ణ, శంకరరావు, రేగి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. హరిపురంలో సోమేశ్వర కళాసి లేబర్ రైస్ మిల్లుల కలసీ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షులు నల్ల షణ్ముఖరావు, కార్యదర్శి సురంగి వెంకటరావు, లైసెట్టి రోజు, టి ఎర్రయ్య, యు పురుషోత్తం, యు రామారావు, బైరిశెట్టి గున్నయ్య పాల్గొన్నారు.

తెలుగుదేశంతోనే అభివృద్ధి

: కూటమి అభ్యర్థి రమణమూర్తి

- టిడిపిలోకి జోరుగా కొనసాగుతున్న చేరికలు



నరసన్నపేట, మే 1, మేజర్‌న్యూస్: వైసిపి వీడి టిడిపి పార్టీలో చేరిన జిల్లా డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు ముద్దాడ బాలభూపల నాయుడు ,ముద్దాడ రఘుపతి నాయుడు పార్టీ కండువా వేశి ఆహ్వానించిన ఉమ్మడి కూటమి టీడీపీ అభ్యర్థి బగ్గు రమణమూర్తి. యన్.డి.ఎ కూటమి అధినేత,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ప్రజాగళం రా కదలి రా తెలుగుదేశం పిలుస్తుంది రా అనే పిలుపుమేరకు ఉమ్మడి కూటమి టీడీపీ అభ్యర్థి బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో వైస్సార్సీపీ పార్టీని వీడి టీడీపీ పార్టీలో చేరిన వైసీపీవీడి టీడీపీ పార్టీలో చేరిన జిల్లా డాక్టర్ సెల్ ఉపాధ్య క్షులు, ప్రభుత్వ హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు ముద్దాడ బాలభూపల నాయుడు, ముద్దాడ రఘుపతి నాయుడు వారి కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. రమణమూర్తి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి ఉమ్మడి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని నమ్ముతూ పార్టీలో చేరిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.. ఈకార్యక్రమంలో పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైసీపీ నుండి టీపీడీలోకి వలసలు

పలాస/మందస, మే 1, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం మందస మండలం బహాడపల్లి లో టిడిపి ఇంటిటి సూపర్ సిక్స్ ప్రచారం పలాస నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌతుశీరిష నిర్వహించారు . ఈ సందర్భంగా మందస మండలం బహాడపల్లి లో వైసిపి కిలక నేతలు సాలిన ఉమాపతి టీడీపీ సిదాంతాలు పాలనా నచ్చి టీడీపీలో గౌతు శిరీష మేడం సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు మీరు కోరుకున్న బహడపల్లి మార్పు కోసం టీడీ పీ నాయకులు కార్యాకర్తలు ఎల్లవేళలు మీకు అండగా ఉంటాము అని మాట ఇస్తూ టీడీపీలోకి సగర్వంగా చేరారు.

మందస మండలంలో ఘనంగా మే డే

పలాస/మందస, మే 1, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గ మందస మండలం మందస మేజర్ పంచాయతీ లో మరియు హరిపురం గ్రామపంచాయతీలో మేడే వేడుకలను స్థానిక సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా. సిఐటియు నాయకుడు కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ కార్మికులు అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్మికుల శ్రమశక్తి గొప్పది

: మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నరసన్నపేట, మే 1, మేజర్‌న్యూస్: నరసన్నపేట నియోజకవర్గంలోని కార్మిక సోదరులకు మే డే శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి టిడిపి అభ్యర్థి రమణమూర్తి. సంఘటిత కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, శ్రమశక్తి ఉన్నతమైనదని, శ్రమజీవి కాయ కష్టం ప్రజలందరి మనుగడకు ముఖ్యమైనదని రమణ మూర్తి అన్నారు. మేడే 138వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా వివిధ యూనియన్ సభ్యులు ఆహ్వానం మేరకు నరసన్నపేట పట్టణంలో గల జట్టు కళాసి యూనియన్, శ్రీకనక దుర్గ భవాని సైకిల్, టూవీలర్స్ మెకానిక్ అసోసియేషన్ యూనియన్ సభ్యులు ఆహ్వానం మేరకు కార్మిక సోదరులు నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని, మేడే జెండాను ఎగరవేసి కార్మిక సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ. కార్మికులకు అండదండగా వారి అభివృద్ధి -సంక్షేమంలో మొదటి స్థానం తెలుగుదేశం పార్టీ అని గత టీడీపీ హయంలో యూనియన్ సభ్యులుకు, స్థలాలు కేటాయించి, భవనాలు మంజూరు చేసి కార్మికలకు అండగా ఉండటం జరిగింది అని అలాగే ఉమ్మడి కూటమి అధినేత బాబు ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోలో కార్మికలకు పెద్ద పేట వేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ డోల జగన్ ,మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు , ఉపాధ్యక్షులు సాసుపల్లి కృష్ణ బాబు , విద్య వ్యవస్థ సంఘం అధ్యక్షులు బాల భూపాల్ నాయుడు అధ్యక్షులు కింజరాపు ముసలి నాయుడు, నక్క తవుడు, రాష్ట్ర ఎ స్సీ సెల్ కార్యదర్శి బేవర రాము మరియు నాయకులు బోయిన సతీష్, పీసా కృష్ణ, బత్కాల సంతోసి, రమేష్, బోయిన ఆనంద్, నేతింటి విశ్వేశ్వర్ రావు, బలగ ప్రహర్ష మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల చెంతకు వృద్ధాప్యపు పెన్షన్

కొత్తూరు, మే 1, మేజర్ న్యూస్: మండలం లో మే నెల ఒకటవ తేదీన పంపిణీ చేసే వృద్ధాప్యపు మరియు వితంతువులు, వికలాంగుల సామాజిక పెన్షన్లు కొంత మందికి బ్యాంకు ఖాతాల్లో జమ చేయగా,పూర్తిగా నడవలేని వృద్ధులు, వికలాంగు లకు సచివాలయ సిబ్బంది వారి ఇండ్లకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. కర్లెమ్మ పంచాయితీ పరిధిలో 670 మంది సామాజిక పెన్షన్లు తీసుకొ నుచుండగా 595 మందికి బ్యాంకు ల ఖాతాలో జామచేయగా పెన్షన్ తీసుకోడానికి వెళ్లలేని పరిస్థితి లో ఉన్న 175 మందికి సచివాలయ సిబ్బంది బొమ్మాలి వెంకటరమణ, సర్వేయర్ యల్ గిరిరాజు, వెల్ఫర్ అసిస్టెంట్ నార శివ, తదితర సిబ్బంది వారి ఇండ్లకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. మండలం మొత్తంమీద 10840 మంది పెన్షన్ దార్లు ఉండగా 8000 మందికి డి బి టీ ద్వారా నేరుగా బ్యాంక్ ఖాతాల్లో కి జామచేయగా 2840 మందికి స్వయంగా పెన్షన్లు అందజేయడానికి ఏర్పాట్లు చేసినట్లు యంపిడిఓ పి తివ

సూపర్ సిక్స్‌పై ప్రజలకు ఉపయోగం

బిజెపి నాయకులు మరిశర్ల

బొబ్బిలి, మే 1, మేజర్‌న్యూస్: బొబ్బిలి పట్టణం 8,వ వార్డ్ లో బుధవారం బిజెపి నాయకులు మరిశర్ల రామారావు నాయుడు పాల్గొన్నారు. ఈమేరకు టిడిపి జనసేన, బిజెపి, కూటమి అభ్యర్థి బేబినాయన కు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో టిడిపి, దేశంలో బిజెపి గెలిపించాలనికు సూపర్ 6, పథకాలు అవగాహన చేసి ప్రచారంలో పాల్గొన్నారు.

కెల్ల వి.ఎస్.ఎస్ రామారావుకి అరుధైన అవార్డు

నెల్లిమర్ల, మే 1, మేజర్‌న్యూస్: హైదరాబాద్ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ బెస్టు ట్రైనర్, బెస్టు మోటివేషనల్ స్పీకర్ గా వెంకట సత్య సూర్యరామారావు కి అవార్డు అందించి సత్కరించారు. ఈయన పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పౌరశాస్త్ర అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా వెంకట సత్య సూర్యరా మారావు మాట్లాడుతూ తాను 2003 నుంచి ప్రభుత్వ కళాశాలలో పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత చదువులు కోసం సలహాలు, సూచనలు ఇచ్చి ఉన్నత భవిష్యత్తు పొందడానికి కృషి చేశానని ఆయన చెప్పారు. అవార్డు పొందిన రామారావుని ప్రిన్సిపాల్ రాపర్తి మురళి, అధ్యాపకులు, డివిఇఓ, ఆర్ఐఓ అభినందించారు.

ప్రజలను ఉమ్మడి మేనిఫెస్టో ఉన్నత స్థాయిలకు తీసుకెళ్తుండం

చీపురుపల్లి, మే 1, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి వి డుదల చేసిన ఎన్నికల మేని ఫెస్టో ప్రజలును ఉన్నత స్థాయి లకు తీసుకు వెళ్తుందని విజయ నగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లి తన ఇంటి వద్ద బుధవారం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు క్షిరాభిషేకం చేశారు పింఛన్ల పెంపు, ఆరోగ్య భీమా, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు ద్వారా పేద ప్రజానీకానికి మేలు జరుగుతుం దన్నారు. మొదట సంతకం మెగా డిస్సీతో నిరుద్యోగ యువతకు ఉపయోగపడు తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛన్ చారిత్రాత్మక నిర్ణ యం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముల్లు రమణ, రెడ్డి లక్ష్మణ రావు,దాసరి శివ ప్రసాద్, రేగిడి వాసు, మొండి దివాకర్, మజ్జి సూర్యనారాయణ, బూడి శ్రీను, జనసేన నాయకులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మే డే జెండా పండుగ

లకవరపుకోట, మే 1, మేజర్‌న్యూస్: మండల కేంద్రం లోని హాస్టల్ జంక్షన్ వద్ద బుధవారం మే డే జెండా పండగను సి ఐ టి యూ నాయకులు ఘనంగా నిర్వహించారు సి ఐ టి యూ నాయకులూ గాడి అప్పారావు మండల అధ్యక్షులు తరిని వెంకట రమణలు కార్మిక చిహ్నం తో కూడిన ఎర్ర జెండాను ఎగురవేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కార్మికుల హక్కుల సాదన కోసం ఎందరో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాటాలు చేసారని అటువంటి అమరుల గుర్తుగా నేటి మే డే నిర్వహిస్తున్నారని అలాగే కార్మికుల హాకుల రక్షణ కై సి పీ ఎం పార్టీ సి ఐ టి యూ గా నిత్యం పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో కార్మికులు పాల్గొన్నారు.

దేశ ప్రగతికి కార్మిక శక్తితోనే సాధ్యం

కార్మిక దినోత్సవం సందర్భంగా ఎంసీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

పూసపాటిరేగ, మే 1, మేజర్‌న్యూస్: దేశం పారిశ్రామికంగా ప్రగతి సాధించాలంటే కార్మిక శక్తి అంతేనా అవసరమని మైలాన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎం సి యు) అధ్యక్షులు నల్ల అప్పలరాజు అన్నారు. మండలంలోని చౌడమ్మ అగ్రహారం పంచాయతీ గైతులు చోడవరం వద్ద ఉన్న మైలాన్ పరిశ్రమ వద్ద అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఎంసీఏ అధ్యక్షుడు నల్ల అప్పలరాజు తో కలిసి మైలాన్ కాంట్రాక్ట్ వర్కర్స్ కార్మికులతో కలిసి కార్మిక జెండాను బుధవారం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎంసీయూ అధ్యక్షుడు నల్ల అప్పలరాజు మాట్లాడుతూ దేశం ప్రగతి సాధించాలంటే పారిశ్రామికీకరణ ఎంతో అవసరమని అన్నారు. పరిశ్రమలు గురువు అభివృద్ధి సాధించాలంటే కార్మిక శక్తి ఎంతో అవసరమని, కార్మికులకు కనీస వేతనాలతో పాటు ప్రభుత్వ పరంగా అందించవలసిన కార్మిక బెనిఫిట్స్ అందించినప్పుడే పరిశ్రమలో మరింత పురుగు అభివృద్ధి సాధిస్తాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్మికులంతా ఐక్యంగా ఉండి కనీస వేతనాలను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పరిశ్రమల యాజమాన్యాలు ఉత్పత్తులు లాభాలను పెంచుకోవడమే కాకుండా కార్మికులకు కూడా వారి సంక్షేమంతో పాటు కార్మిక చట్టాల ప్రకారం రావలసిన బెనిఫిట్స్ అందించినప్పుడే అది సాధ్యమవుతుందన్నారు. అనంతరం1200 మంది కార్మికులతో కలిసి ద్విచక్ర వాహనాలతో కార్మికులు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్మిక ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలతో ఈ ర్యాలీ కార్యక్రమం మైలాన్ పరిశ్రమ నుంచి జాతీయ రహదారి గుండా పైడి భీమవరం అరబిందో పరిశ్రమ మీదగా కందివలస హెచ్ బి ఎల్ పరిశ్రమ గుంపం ఐ వాక్స్ పరిశ్రమ మీదగా పూసపాటిరేగ వరకు 25 కిలోమీటర్ల మేర కార్మిక దిగ్విజయ యాత్ర ర్యాలీ కొనసాగింది.

ప్రశాంత ఎన్నికల నిర్వహణ పి ఓలదే

- ఎన్నికల ప్రతి దశలో జాగర్తలు తీసుకోవాలి
- బొబ్బిలి నియోజకవర్గ సాయి శ్రీ

బొబ్బిలి, మే 1, మేజర్‌న్యూస్: ఈ నెల 13 వ తదేదీ నిర్వహించే సార్వత్రిక ఎన్నికల్లో పోల్ ముందు రోజు ,మాక్ పోల్, వాస్తవ పోలింగ్ నిర్వహణకు అనుసరించాల్సిన పద్ధతులపై పి ఓ , ఏ పి ఓ లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని బొబ్బిలి డివిసిన్ ఆర్ డి ఓ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి ఏ.సాయిశ్రీ అన్నారు. బుధవారం గొల్లపల్లి మున్సిపల్ హై స్కూల్ లో నియోజకవర్గం లో ఎన్నికల నిర్వహణకు నియమింప బడిన పి ఓ, ఏ పి ఓ ల మలి విడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఎక్కడ అజాగర్తకు తావులేకుండా పోలింగ్ నిర్వహిం చాలన్నారు. మాక్ పోల్ నిర్వహణ తప్పనిసరని అన్నారు. ఎన్నిక ప్రక్రియలో పి ఓ డైరీ, ,17 సి, పి ఓ డిక్లరేషన్, పి ఓ రిపోర్ట్స్ తయారు చేయటంలో జాగర్తలు తీసుకోవాలన్నారు. ప్రతి సందిగ్ధాన్ని శిక్షణ లో నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ వి ఎం లపై పూర్తి స్థాయి అవగాహన ఉండాలన్నారు. ఈ 12 వ తేదీ ఉదయం 7 గంటలకు బొబ్బిలి ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి పి ఓ ,ఏ పి ఓ లతో పాటు ఇతర పోలింగ్ సిబ్బంది హాజరు కావాలన్నారు మాస్టర్ ట్రైనీలు జె సి రాజు, ప్రసాద రావులు శిక్షణా కార్యక్రమాన్నినిర్వహించారు కార్యక్రమంలో ఏ ఆర్వో బొబ్బిలి తహసీల్దార్ త్రినాథ రావు నాయుడు, డి టి చిన్నారావు ,ఎం ఎస్ఓ సురేష్ కుమార్, మాస్టర్ ట్రైనీ లుప్రవీణ్ కుమార్, శంకర రావు, మహేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు పీవీజీ శత జయంతి వేడుకలు

విజయనగరం టౌన్, మే 1, మేజర్‌న్యూస్: స్వర్గీయ డాక్టర్ పి వి జి రాజు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని క్షత్రియ పరిషత్ వారి అనుబంధ సంస్థలైన మహిళా పరోషత్ మరియు యూత్ పరిషత్ ఆద్వర్యం లో క్షత్రియ కళ్యాణమండపం ఆవరణలో జరిగిన పత్రికా సమావేశం లో అధ్యక్షులు నల్లపరాజు సత్యనారాయణ రాజు కార్యదర్శి పెన్మత్స సీతారామా రాజు కోశాధికారి గొట్టిముక్కల రామరాజు తదితరులు వివరాలు వెల్లడించారు 2023 నుండి 2024 మే నెల వరకు ప్రతి నెలా ఒకా సేవా కార్యక్రమం నిర్వహిస్తూ ఆ సేవా కార్యక్రమం వివరాలను సీతారామ రాజు వెల్లడించారు. మే 2 వ తేదీ న జరిగే పీవీజీ శత జయంతి వేడుకలు లో నిరుపేదలకి నిత్యావసరాల పంపిణీ ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ఆర్థిక సహాయం సంస్కృత సంగీత కళాశాలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకి ప్రతిభా పురస్కారాలు పీవీజీ ఆశయ సాధనకి కృషి చేసిన ప్రముఖులకు సన్మాన కార్యక్రమం మరియు పీవీజీ గారిమీద పుస్తకావిష్కరణ మొదలైన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా పూసపాటి అశోక్ గజపతి రాజు తో పాటు విశిష్ట అతిథుల గా జిల్లాకు చెందిన ముగ్గురు శాసన మండలి సభ్యులు సౌతీ ఇండియా ఫెడరేషన్ చైర్మన్ పెద్దబాబు తదితరులు హాజరు అవుతారని తెలిపారు ఈ కార్యక్రమం లో పరిషత్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మూడున విద్యుత్ నిలుపుదల చెట్టు కొమ్మలు నరికేందుకు

ఎఇ వినయ్ కుమార్

వంగర, మే 1, మేజర్‌న్యూస్: మూడు శుక్రవారం నాడు ఉదయం 7.00 నుండి 12.00 వరకు విద్యుత్ లైన్స్ అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించటానికి విద్యుత్ సరఫరాను కొన్ని గ్రామాలకు నిలిపి వేయనున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ వినయ్ కుమార్ తెలిపారు.మండలంలో తలగాం, రుషింగి, కొప్పరవలస, కె.కొత్తవలస, బంగారువలస, కొండచాకరపల్లి ఎన్టీ కాలనీ, చిన రాజులగుమడ, పెదరాజులగుమడ,వివి.ఆర్.పేట, జె.కె.గుమ్మడ గ్రామాలకు విద్యుత్‌కు ఐదు గంటల వరకూ అంతరాయం కలుగుతుందన్నారు.వంగర విద్యుత్ సబ్ స్టేషన్ నుండి సుమారుగా 16 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి వీవీ అర్ పేట, జెకే గుమ్మడ గ్రామాల వరకూ విద్యుత్ లైన్లు కిందను ఉన్నటువంటి పెద్ద,పెద్ద వృక్షాల కిందను ఉండటం వల్ల విద్యుత్ కు తీవ్ర అంతరాయం కలగటం వల్ల ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురకావటం వల్ల,అలాంటి ఇబ్బందులు భవిష్యత్ లో విద్యుత్‌కు అంతరాయం కలగ కుండా ఉండేందుకు విద్యుత్ వైర్లకు అడ్డంకిగా ఉన్నటువంటి చెట్లను నరకడం,కొన్నిచోట్ల అడ్డంగా ఉన్నటువంటి చెట్ల కొమ్మల నుతొలగించటం కోసమే ఆ దినం విద్యుత్సరఫరాను చెట్లు,కొమ్మలను నరికే వరకూ విద్యుత్ నునిలుపుదల చేయనున్నట్లు ఏఈ వినయ్ కుమార్ చెప్పారు.

పింఛన్లు ఇంటి వద్దకి వెళ్ళి పంపిణీ చేయాలి

బాడంగి, మే 1, మేజర్‌న్యూస్: సామాజిక భద్రతా పింఛన్లను అర్హులైన లబ్ధిదారులు ఇంటి వద్దకు వెళ్లి అందించాలని టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు అన్నారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గిరిజనులు నిరక్షరాస్యులు నిరుపేదలు అమాయకులు అని వారు బ్యాంకుకు వెళ్లి డబ్బులు తీయడం కూడా తెలియని వారిని కావున అధికారులు దీన్ని గమనించి తప్పనిసరిగా గిరిజనులందరికి ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన
బాలుడికి 40 వేలు ఆర్థిక సహాయం

బాడంగి, మే 1, మేజర్‌న్యూస్: విధి వక్రీకరించడంతో తల్లిదండ్రులను కోల్పోయిన ఎరుకుల కులానికి చెందిన 14 సంవత్సరాలబాలుడు కొంతకాలం నుండి మేనత్త వద్ద ఆశ్రయం పొంది చదువుకుంటున్ననిరుపేద కుటుంబానికి చెందిన సీతానగరం మండలం అంకలాం గ్రామానికి చెందిన ఎం గణేష్ వారం రోజులు క్రిందట రోడ్డు ప్రమాదంలో పాత బొబ్బిలి సమీపంలో రెండుచేతులూ బలమైన గాయాలు ఇవ్వడంతోవిజయనగరం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ బాలుడునీ బుధవారం ఏపీ ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాలవలస శ్రీనివాసరావు జిల్లా అధ్యక్షులు పాలవలస గౌరు సంఘం సభ్యులు దాసరి సత్తిబాబు రాములమ్మ గేదెల లక్ష్మణ తదితరులు పరామర్శించి వైద్య ఖర్చులకోసం 40 వేల రూపాయల చెక్కును సంఘం తరఫున గాయపడిన బాలుడుకు ఆర్థిక సహాయంగా అందజేశారు.

ఘనంగా మే డే వేడుకలు

బొబ్బిలి, మే 1, మేజర్‌న్యూస్: మేడే సందర్భంగా బొబ్బిలి లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో పతాకాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయగౌరి ఎగురవేశారు.ఈ సందర్భంగా బుధవారం మాట్లాడుతూ బానిస సంకెళ్లు విముక్తి కోసం చేసే అనేక పోరాటాల విజయానికి చిహ్నంగా మేడే ఆవిర్భవించింది అన్నారు.హక్కుల పరిరక్షణే కర్తవ్యంగా భవిష్యత్ ఉద్యమాలు ఉండాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా దేశం లో రాజ్యాంగ రక్షణ కై కృషి చేయాలని అన్నారు.జిల్లా సహాధ్యక్షులు ప్రసన్న కుమార్ మన్యం జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మధు గార్లు మాట్లాడుతూ మేడే ప్రాధాన్యత ను వివరించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు అజయ్ కుమార్ కృష్ణ దాసు, రామకృష్ణ, రాధాకృష్ణ, మోహన్‌లు పాల్గొన్నారు.

డి.ఎం.హెచ్.ఓగా విజయ బాధ్యతలు స్వీకరణ

పార్వతీపురం, మే 1, మేజర్‌న్యూస్: పార్వతిపురం మన్యం జిల్లా వైద్య శాఖ అధికారి ని గా డాక్టర్ కె విజయ పూర్తి అదనపు బాధ్యతలతో బాధ్యతలు స్వీకరించారు. బుధవా రం బాధ్యతల స్వీకరణ అనంత రం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌కు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వైద్య సేవలు మెరుగైన పరిస్థితుల్లో అందరికీ అందే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఇప్పటివరకు ఆమె సీతంపేట ఐటిడిఏ ఉప వైద్యశాఖ అధికారినిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే.

రెండవ రేండమైజేశన్ ప్రక్రియ పూర్తి

పార్వతీపురం, మే 1, మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఇవియం)ల వినియోగానికి రెండవ దశ రేండమైజేశన్ ప్రక్రియను బుధవారం పూర్తి చేసారు. అరకు పార్లమెంట్ (ఎస్ టీ)స్థానానికి పోటీలో నిలిచిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో జరిగింది. ఈ ప్రక్రియను పార్లమెంటరీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు ప్రమోద్ కుమార్ మెహర్ధ పర్యవేక్షించగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ నేతృత్వంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రేండమైజేశన్ కార్యక్రమం చేపట్టారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి రేండమైజేశన్ విధానాన్ని వివరించారు. రేండమైజేశన్ ద్వారా ఏయే ఇవియం లు ఏయే నియోజక వర్గానికి వినియోగించనున్నారో వివరించారు. ఈ వి ఎమ్ లు కేటాయించిన వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవ నాయుడు, ఎస్ డి సి ఆర్.వి.సూర్యనారాయణ వివిధ పార్టీలకు చెందిన నేతలు పాల్గొన్నారు.

మోగింది ఎన్నికల నగర.. మోగిస్తున్న దండోరా..

- ఆశీర్వదించండి బాబుని గెలిపించండి కూటమిని
- అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర పిలుపు

పార్వతీపురం, మే 1, మేజర్ న్యూస్: దండోరా వేసి అభ్యర్థిస్తున్న అక్కలారా చెల్లెలారా అన్నలారా తమ్ములా రా ఆశీర్వదిం చండి అక్కున చేర్చుకోండి తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకండి చంద్రబాబు నాయుడిని మరో మారు ముఖ్యమంత్రి చేయడా నికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో మీ మనిషి బోనాల విజయ్ చంద్రను గెలిపించండి అని వినూత్నంగా అభ్యర్థి దండోరా కొడుకు విన్నవించుకోవడంతో బలిజి పేట మండలంలోని గ్రామాల ప్రజలు ఆకర్షితులై ఆకట్టుకున్నారు. బుధవారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బలిజిపేట మండలం పరిధిలోని గలవిల్లి, గంగాడ, శ్రీరంగరాజపురం, నూకలవాడ, గేదెల పేట తదితర గ్రామాలలో సుడిగాలి పర్యటన చేపట్టి ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిస్తూ ఇటీవల చంద్రబాబు విడుదల చేసిన సూపర్ సిక్స్ కార్యక్రమాల వివరాలను ప్రజలకు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపిలో కూటమిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి దుష్ట పరిపాలన తరిమికొట్టేందుకు కూటమిగా మీ ఆశీర్వాద కోసం వచ్చామని మద్దతు తెలిపి చంద్రబాబును మరో మారు ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలని వేడుకున్నారు. చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధితోపాటు సంక్షేమం పరుగులు పెడతాయని విజన్ గల నాయకుడు రాష్ట్రానికి అవసరమని ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్గా సర్వనాశనం చేశాడని మరో అవకాశం ఇస్తే రాష్ట్ర ప్రజల పరిస్థితి అంధకారమయం అవుతుందని పొరపాటున అటువంటి తప్పిదం చేయకుండా రాబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు ఒకటి ఎమ్మెల్యేగా సైకిల్ గుర్తుపై ఎంపీ అభ్యర్థిగా బిజెపి పార్టీ నుండి పోటీ చేస్తున్న కొత్తపల్లి గీతకు కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వాడవాడలా బోనెల విజయచంద్రకు ప్రజల నుండి పెద్ద ఎత్తున మద్దతు రావడంతో పాటు అడుగడుగునా నీరాజనాలు పలుకుతూ స్వాగతం తెలుపుతూ హారతులు పట్టడం పార్టీ క్యాడర్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పెంకి వేణుగోపాల్ నాయుడు, సర్పంచ్ వెంకటరమణ, రామ్మోహన్రావు మామిడి సాయికుమార్ జనసేన పార్టీ తరఫున నీలకంఠం, భాస్కరరావు బిజెపి తరఫున సంజీవ్ మాస్టారు ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి.. వైసీపీని గెలిపించండి

పార్వతీపురం, మే 1, మేజర్‌న్యూస్: పార్వతిపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జోగారావు ప్రచార కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 18 వ వార్డు పురవీధుల్లో నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని చేపడుతూ మరో మారు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి ప్రజలు సేవ చేసుకోవడానికి వీలు కల్పించాలని అభ్యర్థించారు. నర్సిపురం లో టిడిపి వీడి వైసీపీలో చేరిక.. పార్వతిపురం మండలంలోని నర్సిపురం పంచాయతీ గ్రామంలో పెద్ద కాపు వీధికి చెందిన 40 కుటుంబాలు టిడిపి వీడి వైసీపీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. కార్యక్రమంలో పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వేసవి శిబిరాలు ఏర్పాట్లు

పాలకొండ, మే 1, మేజర్‌న్యూస్: స్థానిక శాఖా గ్రంథాలయంలో పిల్లలు వేసవి సెలవుల్లో ఎక్కువగా ఎండలో తిరగకుండా ప్రతి సంవత్సరం వేసవి శిబిరాలు గ్రంథాలయం లో ఏర్పాటు చేయడం జరుగుతుంది. దానిలో భాగంగా ఇక్కడ విజ్ఞానము, వినోదం నకు సంబందించిన పుస్తకాలు, మరియు మేధస్సుకు సంబందించిన ఆటలు ఆడించటం జరుగుతుంది. కార్యక్రమం లో ఎక్కువ మంది పిల్లలు పాల్గొన్నారు. మల్లేశ్వర రావు, మండల పరిషత్ ప్రాథమికోన్న తపాఠశాల మాష్టర్ గారు పిల్లలకు గ్రంథాలయం లో పుస్తకం చదవడం ద్వారా మానసిక ఆనందం, ఒత్తిడిని జయించే శక్తిని, చిన్న కథలు పుస్తకం చదవడం ద్వారా పిల్లలకు ఆనందం కలుగుతుంది అని చెప్పారు. ఇంఛార్జి గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు సహాయకుడు ఈశ్వర్ పాల్గొన్నారు.

ఈవియంల ర్యాండమైజేషన్ ప్రక్రియ

పాలకొండ, మే 1, మేజర్‌న్యూస్: పాలకొండ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీయం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను రిటర్నింగ్ అధికారి శుభం బన్సల్ ఆధ్వర్యంలో పాలకొండలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో చేపట్టారు. ఈ సంధర్భంగా ఈవీయం, వీవీప్యాడ్, కంట్రోల్ యూనిట్లను ర్యాండమైజేషన్ పద్ధతిలో పెట్టారు. అదే విధంగా 2, 3 తేదీల్లో ఈవీయంల కమీషనింగ్ ప్రక్రియ చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు వరహాలు, ఉమామహేశ్వరరావు ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియను సాధారణ పరిశీలకుడు ప్రమోద్ కుమార్ మెహర్ద బుధవారం పరిశీలించారు. ఈ సంధర్భంగా ర్యాండమైజేషన్ ప్రక్రియపై పలు సూచనలు చేశారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆర్వోకు సూచించారు.

పాఠశాలలో పోలింగ్ విధులపై శిక్షణ

పాలకొండ, మే 1, మేజర్‌న్యూస్: పాలకొండ నియోజకవర్గంలో పోలింగ్ విధులు నిర్వహించుటకు వేరే నియోజకవర్గాల నుంచి వచ్చిన ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు బుధవారం ఐటిడిఎ మీటింగ్ హాల్, బాలికల గురుకుల పాఠశాలలో పోలింగ్ విధులపై శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు. వీరికి మాస్టర్ ట్రైనీలు ఈవీయం యంత్రాల పనితీరు, మాక్ పోలింగ్ చేయు విధానం, నివేదికలు సమర్పించే వివిధ ఫారంల గురించి శిక్షణ ఇచ్చారు. ప్రిసై డింగ్ అధికారులు అడిగినా వివిధ సందేహాలను మాస్టర్ ట్రైనీలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీలు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

బాడంగి, మే 1, మేజర్‌న్యూస్: టిడిపి పార్టి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఉమ్మడి కూటమిఎమ్మెల్యే అభ్యర్థి బేబీనాయన మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్ము నాయుడు లు అన్నారు బుధవారం వారు బొత్స వాని వలస, హెచ్ పాల్తేరు, పాల్తేరు, పూడి వలస, భీమవరం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి, జనసేన పార్టీలు ఉమ్మడి కూటమి మేనిఫెస్టో చాలా బాగుందని దీని ద్వారా నిరుద్యోగ సమస్య ఉండదని పేదవారి బ్రతుకులు బాగుంటాయని యువత అన్ని విధాల అభివృద్ధి చెందుతారని రైతులకు దీని వల్ల మేలు జరుగుతుందని మహిళలకు వరం లాంటిదని అన్ని వర్గాల వారికి దీనిలో న్యాయం జరిగిందని కావున ప్రజలంతా టిడిపి పార్టీకి మద్దతు ఇవ్వాలని సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వారితో పాటు టిడిపి పార్టీ మం డల అధ్యక్షులు తెంటు రవిబాబు కార్యదర్శి ఎల్ సత్యంమరియు మండలంలోని తాజా మాజీ ప్రజాప్రతినిధులు ఆయా గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తారావల్లిలో జనసేనలోకి
70 వైయస్సార్ కుటుంబాలు

మెరకముడిదాం, మే 1, మేజర్‌న్యూస్: మెరకముడిదాం మండలం ఉత్తరావల్లి గ్రామము లో వైయస్సార్ పార్టీ నుండి జనసేన పార్టీ లోకి భారీగా చేరికలు జరిగాయి.బధవారం జనసేన మండల పార్టీ అధ్యక్షురాలు రౌతు. క్రిష్ణవేణి నాయుడు,మండల జనసేన నాయికులు, జనసేన వీర మహిళలు ఆధ్వర్యం లో ఉత్త రావల్లి గ్రామము నుండి 70 కుటుంబాలు వారు జనసేన పార్టీలో చేరారు. వీరిని జనసేన మండల పార్టీ అధ్యక్షురాలు సాదరంగా ఆహ్వానించి పార్టీ లో చేర్చుకున్నారు. జనసేన పార్టీలో కలిసిన వారిలో మండల సత్య నారాయణ, మక్కా. వెంకట రావు, వంజరాపు. సూర్య నారాయణ, బొబ్బాది.గురుమూర్తి, రాడ. వెంకట రావు తదితర కుటుంబాలు ఉన్నాయి. ఈ కలయిక కార్య క్రమంలో ముఖ్య అతిథిలుగా టీడీపి రాష్ట్ర కార్యదర్శి రామ్ మాలిక్ నాయడు , మండల టిడిపి సీనియర్ నాయకులు మాజీ మండలాధ్యక్షులు తాడ్డి. సన్యాసి నాయుడు, కోట్ల.మోతీలాల్ నాయుడు, టిడిపి నాయకుడు తాడ్డి. చంద్ర శేఖర్ తో పాటు జనసేన నుంచి పల్ల.సీతారాం, ధనుంజయతో పాటు పెద్ద ఎత్తున జనసేన, టీడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో ఈవీఎంల
ర్యాండమైజేషన్ పూర్తి

అరకులోయ, మే 1, మేజర్‌న్యూస్: అరకులోయ నియోజకవర్గంలో ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయినట్టు అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.విజయసునీత ఆదేశాల మేరకు స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు కె.వివేకానంద రిటర్నింగ్ అధికారి అభిషేక్ తో కలిసి ఈవీఎంల ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి.ఐటీడీఏ పీవో అభిషేక్ మాట్లాడుతూ గత నెల 29వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం పూర్తి కావడంతో ఎన్నికల బరిలో 17 మంది అభ్యర్థులు నిలిచారన్నారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తున్న నేపథ్యంలో నిబంధనల ప్రకారం అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్టు ఆయన చెప్పారు. నియోజకవర్గం పరిధిలో ఉన్న 304 పోలింగ్ కేంద్రాలకు అసెంబ్లీ అభ్యర్థులకు ఒక బ్యాలెట్ యూనిట్, ఎంపీ అభ్యర్థులకు ఒక బ్యాలెట్ యూనిట్ అవసరమని ముందుగా భావించామన్నారు. అయితే ఎన్నికల బరిలో అనూహ్యంగా ఎక్కువమంది నిలవడంతో అదనంగా మరో బ్యాలెట్ యూనిట్ ఏర్పాటు చేయాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. మరో బ్యాలెట్ యూనిట్ను సమకూర్చడం వల్ల ఇబ్బందులు తప్పినట్లేనని అభిషేక్ చెప్పారు అనంతరం స్థానిక స్ట్రాంగ్ రూమును రిటర్నింగ్ అధికారి అభిషేక్ తో కలిసి ఎన్నికల సాధారణ పరిశీలకులు కె.వివేకానంద పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సుధాకర్, సోమేశ్వరరావు, అనంతగిరి, డుంబ్రిగుడ, హుకుంపేట,పెదబయలు, ముచ్చింగ్ పుట్ తహసిల్దార్లు పాల్గొన్నారు.

ఒకటో తేదీన అందని పెన్షన్లు
మే డే ఎఫెక్ట్‌తో బ్యాంకుల మూత

వంగర, మే 1, మేజర్‌న్యూస్: మేడే శలవు దినం కావటంతో పెన్షనర్లకు ఇవాళ పెన్షన్లు పెద్దగా అందలేదు. బుధవారం నాడు పెన్షన్లు పంపిణీకి ఏర్పాట్లు చేసిన ట్లు ఇప్పటికే అధికారులు ప్రకటించినా, పలు చోట్ల ముందు జాగ్రత్తలు తీసుకో కపో వడంతో జనానికి ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా ఇవాళ మేడే సెల వు కావడంతో బ్యాంకులకు వెళ్లి పింఛన్ దారులు తమకు రావాల్సిన పెన్షన్ మొ త్తాన్ని తీసుకునే పరిస్థితి లేకుండా పోయింది. వీరిలో చాలా మంది ఏటీఎం కార్డు లు లేకపోవడం, ఉన్నా ఎలా తీసుకోవాలో తెలియకపోవడం వంటి కారణాలతో నేరుగా బ్యాంకులపైనే ఆధారపడుతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీకి వాలంటీర్లను ఈసీ దూరం పెట్టిన నేపథ్యంలో బ్యాంకు ఖాతాలు ఉన్న వారికి బ్యాంకుల్లో ప్రభుత్వం ఈ మొత్తాల్ని క్రెడిట్ బుధవారం నాడు12గంటల కల్లా క్రెడి ట్ చేసినట్లు తెలిసింది. అలాగే బ్యాంకు ఖాతా లేని వారికి, బ్యాంకులకు వెళ్లలేని వారికి ఇంటి వద్దే పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు చేసినప్పటికీ మేడే శలవు దినం కావటంతో సంబంధిత సిబ్బంది కొంత ఆలస్యంగా అంద జేస్తున్నట్లు తెసింది. అయితే వికలాంగులు, మంచం మీద నున్నటువంటి వారికి, నడవలేని వారికి తది తరులకు ఐదుదినాలు నేరుగా వారింటికి వెళ్లి పించనులు పంపిణీ కి సమయం ఉంది. అయినప్పటికీ పించన దారులు ఆతృతతో ఎదురు చూస్తున్నారు. అకౌంట్లో జమైన పించను దారులు కొంత మేర ఇబ్బందులు తప్పడం లేదు. దీనికి కారణం బ్యాంకులకు ఇవాళ మేడ్ సెలవు కావడమే. ఈ జిల్లాలో గల వంగర మండల పరిధిలో గల మెట్ట మగ్గూరు,శివ్వాం, తదితర కొన్ని గ్రామాల్లో గల మినీగ్రామీణ బ్యాంకుల ద్వారా పించనులు కొంతమందికి అందజేసినట్లు కనిపిస్తుంది.

ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం

గరుగుబిల్లి, మే 1, మేజర్‌న్యూస్: మేడే సందర్భంగా బుదవారం మండల కేంద్రంలో కార్మిక దినోత్సవం కార్యక్రమంను ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించి కార్మిక వర్గ పోరాటాలలో అమరులైన వారికి నివాళులర్పించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి వి రమణ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గ పోరాటాల యొక్క ప్రాధాన్యత పెరిగిందని, కార్మికవర్గం దోపిడీకి వ్యతిరేకంగా, పాలకుల యొక్క దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ,ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆర్థిక విధానాలు కార్మిక వర్గానికి, సామాన్య ప్రజానీకానికి తీవ్ర నష్టం చేకూర్చేవి గాను, ప్రజల పై పెను భారాలు మోపేవి గాను ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను పూర్తిగా మార్చేసి పెట్టుబడి దారులకు తొత్తుగా మారిందని అలాంటి బీజేపీని నిలువరించాల్సిన రాష్ట్రంలోని వైసీపీ, తెలుగుదేశం ,జనసేన, పార్టీలు బిజెపికి తొత్తులుగా మారడం చాలా ఆందోళనకరమని అన్నారు. కార్మిక వర్గం

చైతన్యంతో మతోన్మాద బిజెపిని నిలువరిం చేందుకు తమ వంతు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో వివిధ ప్రజాసం ఘాల నాయకులు కె రవీంద్ర, కె జగ్గారావు, రామారావు, సూర్యనారా యణ, బాబురావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభించిన రెండు రోజులకే నిలిచిన త్రాగునీటి సరఫరా

గరుగుబిల్లి, మే 1, మేజర్‌న్యూస్: జలజీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేసి ప్రజలకు త్రాగునీటి ఇబ్బం దులు తొలగించాలని ఏర్పాటు చేసిన కొళాయిల ద్వారా త్రాగునీరు సరఫరా ప్రారంభించిన రెండు రోజులకే నిలిచిపోయింది.... పథకాలు మంజూరు చేసిన సమయంలో పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేయనప్పుడు ఆపనులు అర్ధాంతరంగా నిలిచిపోయి అటు ప్రభుత్వ లక్ష్యము నెరవేరడం లేదు... ఇటు ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తొలగడం లేదు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని గిజబ గ్రామంలో ఇంటింటికి కొలాయిల ద్వారా త్రాగునీరు సరఫరా ప్రారంభించిన రెండు రోజులకే నిలిచిపోయింది. దీంతో అటు ప్రభుత్వ ఆశయం నెరవేరలేదు ఇటు ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తొలగ లేదని పలువురు పేర్కొన్నారు. ఇంటింటికి కొలాయిలు పథకం ద్వారా తాగునీటి సరఫరా నిమిత్తం పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేయకపోవడంతో పథకం అర్ధాంతరంగా నిలిచిపోయింది. అయినప్పటికి సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని

- గిజబ గ్రామంలో ప్రజలకు తప్పని తాగునీటి ఇబ్బందులు
- జలజీవన్ మిషన్‌లో ఏర్పాటు చేసిన ఇంటింటికి కొలాయిలు

గ్రామస్తులు అంటున్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయిలను ఏర్పాటు చేసి తాగునీటి ఇబ్బందులను తొలగించాలని ఏర్పాటు చేసిన కొలాయిలు ద్వారా త్రాగునీరు సరఫరా చేసేందుకు రక్షిత మంచినీటి పథకం నుండి నీరు చాలనందువల్ల ప్రారంభించిన రెండు రోజులకే త్రాగునీటి సరఫరా నిలిచిపోయింది. ఓవర్ హెడ్ ట్యాంకు ద్వారా గ్రామంలోని ఆయా వీధులకు త్రాగునీరు సరఫరా చేసేందుకు ఏర్పాటుచేసిన కొళాయిలు ద్వారా నీటి సరఫరా సరిపోతుందని గ్రామస్తులు తెలిపారు. అయితే జలజీవన్ మిషన్ ద్వారా ఏర్పాటుచేసిన కొళాయిల ద్వారా ప్రస్తుతం త్రాగునీరు సరఫరా చేయాలంటే అదనంగా మంచినీటి బోరుబావిని ఏర్పాటు చేసి త్రాగునీటిని సరఫరా చేయాల్సి ఉంది. అదేవిధంగా జలజీవన్ మిషన్ ద్వారా మంజూరు చేసిన నిధులు అంతంత మాత్రమే కావడంతో పూర్తిస్థాయిలో ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేయని పరిస్థితి ఏర్పడింది. జల జీవన్ మిషన్ ద్వారా త్రాగునీటి ఇబ్బందులు తొలగనున్నాయని ప్రజలు ఆశించినప్పటికీ ఫలితం మాత్రం శూన్యం అయ్యిందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించు కుని అర్ధాంతరంగా నిలిచిన జలజీవన్ మిషన్ కొళాయిలు ద్వారా త్రాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

పవన్ కళ్యాణ్ పర్యటన విజయవంతం చెయ్యండి
హెలిపాడ్ స్థల సందర్శన

పాలకొండ, మే 1, మేజర్‌న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటన ను విజయవంతం చెయ్యాలని జనసేన, టిడిపి నాయుకులు కోరారు. బుధవారం పాలకొండ నియోజకవర్గం లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా ముందస్తు కార్యక్రమాలు నిర్వహణ దృశ్య జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు పిఏసి సభ్యురాలు పాలవలస యశస్వి, జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్జ,నసేన పార్టీ పాలకొండ నియోజకవర్గ ఎలక్షన్ పరిశీలకులు వంపూరు గంగులయ్య,ఉమ్మడి జనసేన పార్టీ అభ్యర్థి నిమ్మక జయకృష్ణ, ఉమ్మడి శ్రీకాకుళం ఉపాధ్యక్షులు గర్భన సత్తిబాబు పాలకొండ మండల అధ్యక్షులు గొర్ల మన్మధరావు తదితరులు హెలిపాడ్ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో జనసేన నేతలు మాట్లాడుతూ గురువారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాలకొండ పర్యటన ఉంటుందని రేపు ఆ పర్యటనలో భాగంగా వడమ రోడ్ దగ్గర వారాహి సభ లో పాలకొండ నియోజకవర్గ సమస్యలను మరియు నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి పవన్ కళ్యాణ్ ప్రసంగం ఉంటుందని అన్నారు. అనంతరం మీడియాతో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాలవలస యశస్వి మాట్లాడుతూ రేపు జరగబోయే వారాహి విజయ యాత్రలో పవన్ కళ్యాణ్

ప్రసంగం ప్రతిష్టాత్మకంగా ఉంటుందని ఉత్తరాంధ్ర వెనుకబాటు తనం పై ఆయన సుదీర్ఘ అనుభవం దృశ్య శ్రీకాకుళం పాలకొండ నియోజకవర్గం వెనకబాటు మరియు సమస్యలు భూ కబ్జాలపై ఆయన మాట్లాడుతారని అన్నారు. అలాగే ఈ పర్యటనలో జనసేన పార్టీ తెలుగుదేశం భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో జనసేన తెలుగుదేశం భాజపా నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచ కార్మిక దినోత్సవం..

పాలకొండ, మే 1, మేజర్‌న్యూస్: మే డే సందర్భంగా బుదవారం పాలకొండ మండల కేంద్రంలో పలు గ్రామాల్లో మున్సిపల్ కార్యాలయం ఎదుట రైస్ మిల్లు జంక్షన్ గొట్టమంగళాపురం తంపటా పల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆటో స్టాండ్ సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించి ,అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి పట్నంలో ర్యాలీ నిర్వహించారు. కార్మిక వర్గ పోరాటాలలో అమరులైన వారికి నివాళులు అర్పించారు. ఇది మేడే కర్తవ్యాన్ని గుర్తుకుతెస్తుందని అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు మాట్లాడుతూ.... ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గ పోరాటాల యొక్క ప్రాధాన్యత పెరిగిందని, కార్మిక వర్గం దోపిడీకి వ్యతిరేకంగా, పాలకుల యొక్క దోపిడీ విధా నాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర రా ష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్తున్న ఆర్థిక విధానాలు కార్మిక వర్గానికి, సామా న్య ప్రజానీకానికి తీవ్ర నష్టం చేకూర్చేవి గాను, ప్రజల పై పెను భారాలు మోపేవి గాను ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను పూర్తిగా మార్చేసి పెట్టుబడి దారులకు తొత్తు గా మారిందని అలాంటి బీజేపీని నిలువరించాల్సిన రాష్ట్రంలోని వైసీపీ, తెలుగుదేశం ,జనసేన పార్టీలు బిజెపికి తొత్తులుగా మారడం చాలా ఆందోళనకరమని అన్నారు. కార్మిక వర్గం చైతన్యం తో మతోన్మాద బిజెపి ని నిలువరించేందుకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు బి అమరవేణి కాద రాము అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎన్ హిమాప్రభ జి జెస్సీ భాయ్ భావన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు మజ్జి వీరం నాయుడు అర్థముడి లక్ష్మణరావు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చింతల సురేష్ చింతల సంజీవి పడాల వేణు రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గేదెలు సత్యం ఎడ్ల శ్రీనివాసరావు వివిధ ప్రజాసంఘాల నాయకులు టి శ్రీరాములు బాబాది శివ దూసి దుర్గారావు కార్తీక్ మనీ రఘు విమల శ్రీదేవి ఎస్ నారాయణరావు ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై అందరూ పోరాడాలి

అరకులోయ, మే 1, మేజర్‌న్యూస్: కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రతి ఒక్కరూ పోరాడాలని అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు పిలుపునిచ్చారు. అరకులోయ పట్టణంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన జెండాను ఆవిష్కరించి కార్మికులకు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఎస్ ఆర్ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ సామాన్యుల నడ్డి విరిచే విధంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. శ్రామికుల కష్టానికి తగ్గ ఫలితం అందివ్వాల్సిన కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వాపోయారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుతో ఈ ప్రజా పాలనలో కార్మికులకు సముచిత గౌరవం లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శ్రామికులే నిజమైన సేవకులని, శ్రామికుల కష్టంతో నవ సమాజం ఏర్పడిందని, శ్రామికులు లేకుండా దేశ అభివృద్ధి లేనట్లే నన్న విషయాన్ని అందరూ గుర్తించాలని ఆయన కోరారు. శ్రామికుల కష్టం వర్ణించలేమని వి.ఉమామహేశ్వర రావు పేర్కొన్నారు. అనంతరం మేడే సందర్భంగా సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి జన్ని.భగత్ రాం ఆధ్వర్యంలో శ్రామికులు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ ప్రధాన రహదారి మీదుగా మండల రెవెన్యూ కార్యాలయం వరకు కొనసాగింది. ర్యాలీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై శ్రామికులు నిరసన వ్యక్తం చేస్తూ

నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్, మండలశాఖ ఆదివాసీ నాయకుడు కిండంగి.రామారావు, కళాకారుల సంఘం ప్రతినిధులు జోషి, బుచ్చి బాబు, మగ్గన్న, పి.కొండలరావు, గిరిజన సహకార సంస్థ సభ్యుల తయారీ కేంద్రం కార్మిక సంఘం నాయకుడు సింహాద్రి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, భవన నిర్మాణ కార్మికులు, ఐటీడీఏ, టూరిజం శ్రామికులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఉచిత భోజనము
వసతి విద్య సౌకర్యం కల్పిస్తాం

సాలూరు, మే 1, మేజర్‌న్యూస్: సాలూరు పట్టణంలో సేవజీవన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద మధ్యతరగతి విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తామని బ్రాంచ్ మేనేజర్ చిక్కాల చిన్నమ్మలు తెలిపారు బుధవారం ఉదయం విలేకరులతో మాట్లాడుతూ సాలూరు పాచిపెంట మండలాల గరిశెకర పంచాయితీలు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు బాలికలకు విద్య వసతి భోజన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.

వైభవంగా శ్రీ పట్టాలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవము

లక్కవరపుకోట, మే 1, మేజర్‌న్యూస్: మండలము లోని ఎల్ కోట మేజర్ పంచాయతీ సంగం వీధిలో నూతనంగా నిర్మించిన శ్రీ పట్టాలమ్మ తల్లి ఆలయ 3 వ వార్షికోత్సవము బుధవారం వేద పండితులు శ్రీ అక్కా జోస్యుల శ్రీహరి శర్మ అద్వర్యము లో ప్రత్యేక పూజలు హెూమాలతో వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమములో ఆలయ ధర్మ కర్త సంగం గోవింద రావు ఇతర గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అమ్మవారి ఘటాల ఊరేగింపు కొలాట అటలు ప్రసాద పంపిణీ నిర్వహించారు.

సంక్షేమం అభివృద్ధి చంద్రన్నతోనే సాధ్యం
విశాఖ పార్లమెంట్ ఉమ్మడి పార్టీ ఎంపీ అభ్యర్థి మతుకుమల్లి శ్రీ భరత్

లక్కవరపుకోట, మే 1, మేజర్‌న్యూస్: సంక్షేమం అభివృద్ధి చంద్రన్నతోనే సాధ్యం అని విశాఖ పార్లమెంట్ ఉమ్మడి పార్టీ ఎంపీ అభ్యర్థి మతుకుమల్లి శ్రీ భర త్ అన్నారు మండలం లోని ఎల్ కోట మేజర్ పంఛాయతీ లో మంగళవారం రా త్రి కోట మండలం ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విశాఖ పార్లమెం ట్ ఉమ్మడి పార్టీ ఎంపీ అభ్యర్థి మతుకుమల్లి శ్రీ భరత్ పాల్గొన్నారు ఈయనతో పాటు నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి సుధారాణి, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ పాల్గొని భద్రమహాంకాళీ అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భారీ ర్యాలీతో ఇంటింటికి తిరుగుతూ బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ రెండు ఓట్లు కూడా సైకిల్ గుర్తుపై వేసి ఇద్దరిని అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు రాత్రికి రం గరాయ పురము లో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఉమ్మడి అభ్యర్థు లు మాట్లాడుతూ "వైసీపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనకు చరమగీతం పడాల ని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా గెలిపిస్తే భావిత రాల భవిష్యత్ కోసం బాబు సూపర్ సిక్స్ పథకాలను అమలు చెయ్యడానికి సిద్ధం గా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎల్.కోట మండలం తెలుగు దేశం జన సేన బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

ఇంటింటి ప్రచారం నిర్వహించిన టీడీపీ మాజీ జడ్పీటీసీ

లక్కవరపుకోట, మే 1, మేజర్‌న్యూస్: మండలం లోని రంగరాయ పురం లో ఎల్ కోట మండల మాజీ టీడీపీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వర రావు ఆధర్యం లో బుధవారం టీడీపీ పార్టీ సైకిల్ గుర్తు పై ఓటు వేసి ఎంపీ గా శ్రీ భరత్ కి ఎమ్మెల్యే గా కోళ్ల లలిత కుమారీలను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ చంద్రబాబు విడుదల చేసిన మ్యానిపెస్టో లో వివరాలు తెలుపుతూ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ రామలక్షి కరెడ్ల శ్రీను వసరావు కరెడ్ల కాశీ పిల్లా మంగబాబు యువత మహిళలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పాలనపై ప్రముఖుల మండిపాటు

అరకులోయ, మే 1, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వ పాలనపై రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు మండిపడ్డారు. అరకులోయ పట్టణంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రత్యేకంగా బుధవారం ఓ సభను ఏర్పాటు చేసింది. స్థానిక సిఐటియు కార్యాలయ భవనంలో మే డే ను పురస్కరించుకుని నిర్వహించిన సభలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక, విభజన హామీల సాధన సమితి, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక నాయకులు తమదైన శైలిలో ప్రసంగించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఏ. అజశర్మ అధ్యక్షతన జరిగిన సభలో పలువురు ప్రముఖ వక్త లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగానికి, ప్రజాస్వా మ్యానికి తీవ్ర విఘాతం కలిగిస్తుందని విమర్శించారు. రైతాంగం, కార్మికులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ, హక్కులు, చట్టాలను కార్పొరేట్లకు అనుగుణంగా మార్చే స్తుందన్నారు. 1/70 చట్టానికి భిన్నంగా గిరిజనుల భూములను వివిధ ప్రాజెక్టుల పేరున మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు దోచిపెడుతుందని, దీన్ని నివారించకపోతే గిరిజనుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. మహిళలు, దళితులు, గిరిజనులపై భౌతిక దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, ఇవి రాజ్యాంగ విలువలను కాలరాసేలా ఉన్నాయని ప్రముఖులు పేర్కొన్నారు. ఈ సభలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్, మాజీ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర మాజీ మంత్రి వడ్డే.శోభనాద్రిశ్వర రావు, రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ కె.విజయ రావు, మాజీ ఐఏఎస్ అధికారి శ్రీనివాస్, రంగారెడ్డి విభజన హామీల సాధన సమితి అధ్యక్ష, కార్యదర్శులు అప్పలనాయుడు, చలసాని శ్రీనివాస్ పాల్గొని మాట్లా డారు. అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు నాయకులు వి.ఉమామ హేశ్వరరావు ఆధ్వర్యంలో సభా కార్యక్రమం జరి